జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం


Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :78 పేజీలు 8 వెల : 5 గురువారం 27 నవంబర్ 2025










బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ కు

## త్వరలో కార్యరూపం

# గ్రామాలకు పల్లెపండుగ 2.0

### రూ. 6787 కోట్లతో అభివృద్ధి

### ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్



అమరావతి: 'రాష్ట్రంలోని గ్రామాల ముఖచిత్రాన్ని సంపూర్ణంగా మార్చివేసే లక్ష్యంతో 'పల్లె పండగ 2.0' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామ'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా 4 వేల కిలోమీటర్లు రోడ్లు నిర్మించినట్లే, పల్లె పండగ 2.0లో రెండింతల అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా 13,326 గ్రామ పంచాయతీల పరిధిలో రూ.6,787 కోట్ల వ్యయంతో 53,382 అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం శివకోడులో పల్లె పండగ 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించారు. బహిరంగసభలో మాట్లాడారు. పల్లె పండగ విజయం ఇచ్చిన స్ఫూర్తిని కొనసాగిస్తూ పల్లె పండగ 2.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని పవన్ తెలిపారు. పల్లె పండగ 1.0 కార్యక్రమం ద్వారా రూ. 2,525 కోట్ల విలువైన పనులు టైం బౌండ్ విధానంలో పూర్తి చేశాం. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించాం. పాడి రైతుల కోసం 22,500 మినీ గోకులాలు ఏర్పాటు చేశాం. మూగజీవాల దప్పిక తీర్చడానికి 15 వేల నీటి తొట్టెలు నిర్మించాం. లక్షకు పైగా నీటి కుంటలు ఏర్పాటు చేశాం. ఇప్పుడు పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా రూ. 5,838 కోట్ల అంచనా వ్యయంతో 8,571 కిలోమీటర్ల కొత్త రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. పాత రహదారులకు పునర్నిర్మాణం చేయబోతున్నాం. రూ. 375 కోట్ల వ్యయంతో 25 వేల మినీ గోకులాలు, రూ. 16 కోట్ల అంచనాతో 157 కమ్యూనిటీ గోకులాలు ఏర్పాటు చేస్తాం. రూ. 4 కోట్ల వ్యయంతో 58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశాం. పంచాయతీల పరిధిలో రూ. 406 కోట్లతో 15 వేల కొత్త అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం. రూ.148 కోట్లతో డీపీఆర్సీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం చేయనున్నాం. వీటితోపాటు కోనసీమకు అదనంగా మరో రూ.100 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనను ఒకసారి గుర్తు చేసుకుంటే గుంతలుపడ్డ రోడ్లు, మరమ్మతులు నోచుకోని కాలువలు, పాలనపై ప్రశ్నిస్తే పెట్టిన అక్రమ కేసులు గుర్తుకొస్తాయి.



# పిల్లల సభ భేష్!

**అమరావతిలో ఆసక్తికరంగా విద్యార్థుల మాక్ అసెంబ్లీ**

**నిజమైన సభను తలపించిన 'ఏపీ పాఠశాల శాసనసభ'**

**మంత్రులుగా సమాధానం ఇవ్వడంలో అదరగొట్టిన బాలలు**

**సభాపతిగా ఆకట్టుకున్న స్వాతి**

**పిల్లల కోసం రూపొందించిన భారత రాజ్యాంగం పుస్తకం ఆవిష్కరణ**

అమరావతి: అధికార, విపక్ష సభ్యులంతా అసెంబ్లీకి హాజరైతే ఎంత అర్థవంతమైన చర్చలు సాగుతాయో మాక్ అసెంబ్లీ ద్వారా విద్యార్థులు వివరించిన తీరు ఆకట్టుకుంది. సభా గౌరవాన్ని కాపాడుతూ.. ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తే ప్రజలకు ఎలాంటి మేలు జరుగుతుందో తెలియజెప్పారు. ప్రజాప్రతినిధులకు తాము ఏమాత్రం తీసిపోమంటూ మాక్ అసెంబ్లీని ఔరా అనిపించేలా నిర్వహించారు. ప్రశ్నోత్తరాల్లో అనుబంధ ప్రశ్నల అవకాశాన్ని సభ్యులు ఎలా వినియోగించుకోవచ్చు.. శూన్యగంటలో ప్రజా సమస్యలను ఎలా వెలుగులోకి తీసుకురావచ్చో స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఏర్పాటుచేసిన ఈ మాక్ అసెంబ్లీకి 175 నియోజకవర్గాల నుంచి 175 మంది విద్యార్థులను ఎంపికచేశారు. వీరిలో 26మంది మంత్రులు, సభాపతి, ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించారు. మంత్రులుగా ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడంలో విద్యార్థులు అదరగొట్టారు. సభాపతిగా కాకినాడ జిల్లాకు చెందిన స్వాతి సభను బాగా నడిపించారు. సీఎంగా మన్యం జిల్లాకు చెందిన ఎం.లీలాగౌతమ్, ప్రతిపక్ష నేతగా అదే జిల్లాకు చెందిన ఎల్.సౌమ్య, డిప్యూటీ సీఎంగా విశాఖపట్నం జిల్లాకు చెందిన కోడి యోగి వ్యవహరించారు. మాక్ అసెంబ్లీ నిర్వహించిన తీరును సీఎం చంద్రబాబు ప్రశంసించారు. విద్యార్థులైతే.. తామే సీఎం, ప్రతిపక్షనేత, మంత్రులు, ఎమ్మెల్యేలు అనేలా ఆ పాత్రల్లోకి ప్రవేశించి.. సభను ఆద్యంతం ఆకట్టుకునేలా నిర్వహించారు. తడబాటు లేకుండా సభను కొనసాగించారు. అమరావతి అసెంబ్లీ ఆవరణలో ప్రత్యేకంగా వేసిన సెట్‌లో విద్యార్థుల మాక్ అసెంబ్లీ అసలు శాసనసభకు ఏ మాత్రం తీసిపోనట్లు సాగింది. విద్యార్థులు ఒకరితో ఒకరు పోటీపడి తమ పాత్రలను నిర్వర్తించారు. ప్రతిపక్ష సభ్యులు సభాపతి పోడియం వద్దకు వెళ్లి గొడవ చేయడం.. గొడవ చేసే సభ్యులను మార్షల్స్ బయటకు తీసుకువెళ్లడం లాంటి దృశ్యాలు నవ్వులు పూయించాయి. ప్రతిపక్షంపై విద్యాశాఖ మంత్రిగా వ్యవహరించిన మేఘన విమర్శలతో ప్రశ్నోత్తరాల సమయం ఆసక్తికరంగా సాగింది. రాజ్యాంగ విలువలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో సీఎస్ విజయానంద్, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి లోకేశ్

**సభాపతి కుర్చీకి కుడి ఎడమలు ఉండవు**

మాక్ అసెంబ్లీలో ముందుగా సభాపతి ఎన్నిక జరిగింది. సభలోకి ప్రొటెం స్పీకర్ రాగానే సభ్యులందరూ లేచి నిలబడ్డారు. సభాపతిగా స్వాతి పేరును ఎమ్మెల్యేగా వ్యవహరించిన లోకేశ్వర్‌రెడ్డి ప్రతిపాదించారు. మరో సభ్యుడు అనిల్‌కుమార్ బలపరిచారు. వేరే ప్రతిపాదనలు లేనందున స్వాతి సభాపతిగా ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించారు. ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేతల తర్వాత సభాపతి మాట్లాడుతూ.. "ఈ కుర్చీకి కుడి ఎడమలు ఉండవు. రాజ్యాంగం, సభా నియమాలే ఉంటాయి. ప్రతిపక్షానికి తగిన సమయం ఇస్తాను. సభా గౌరవం కాపాడడం మనందరి బాధ్యత" అని తెలిపారు.

**తుపాను సమయంలో ఉపాధిహామీ వేతనం**

ప్రశ్నోత్తరాలు, శూన్యగంట, రెండు బిల్లులు ప్రవేశపెట్టారు. వివిధ శాఖలపై 10ప్రశ్నలు అడిగారు. వాటికి మంత్రులు సమాధానం ఇచ్చారు. శూన్యగంటలో తుపాను సన్నాహక అంశంపై మాట్లాడేందుకు సభాపతి మూడు నిమిషాల సమయం ఇచ్చారు. తుపాను సమయంలో వేటకు వెళ్లని మత్స్యకారులకు ఉపాధి హామీ పథకం కింద వేతనం చెల్లిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి సమాధానం చెప్పడం ఆకట్టుకుంది.

**ఒలింపిక్స్‌లో గోళీలాట చేర్చండి..**

ప్రశ్నోత్తరాల్లో ఒలింపిక్స్‌పై ఆసక్తికర చర్చ సాగింది. ప్రతిపక్ష సభ్యుడు మాట్లాడుతూ.. "ఒలింపిక్స్ కమిటీకి ఒక లేఖ రాయండి. మన స్థానిక క్రీడలైన కోతి కొమ్మచ్చి, గిల్లీదండని చేర్చాలని అడగండి. కనీసం వాటిలోనైనా మనకు బంగారుపతకం వస్తుంది" అని సూచించగా.. దీనికి క్రీడల మంత్రి సమాధానం ఇచ్చారు. "నేను ఇంకొకటి కలుపుతున్నాను. ఒలింపిక్స్‌లో మ్యూజికల్ చైర్స్, గోడ దూకడం పెడితే మన నాయకుల దెబ్బకు వేరే దేశం వాళ్లకి రజతం కూడా దక్కదు" అని వ్యాఖ్యానించారు.



## సీఐడీ విచారణకు హాజరైన మాజీ ఏఈవో ధర్మారెడ్డి

**హైకోర్టు ఆదేశాలతో కేసును దర్యాప్తు చేస్తున్న సీఐడీ**

అమరావతి: తిరుమల శ్రీవారి పరకామణి డాలర్ల చోరీ కేసు విచారణలో భాగంగా టీటీడీ మాజీ అదనపు ఈవో ధర్మారెడ్డి ఈరోజు సీఐడీ ఎదుట హాజరయ్యారు. విజయవాడలోని సీఐడీ ప్రధాన కార్యాలయంలో ఏడీజీ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలోని అధికారులు ఆయన్ను విచారిస్తున్నారు. ఈ కేసులో భాగంగానే టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని నిన్న సీఐడీ అధికారులు ప్రశ్నించిన విషయం తెలిసిందే. 2023 ఏప్రిల్ 7న తిరుమల పరకామణిలో 920 అమెరికన్ డాలర్లను సీనియర్ అసిస్టెంట్ రవికుమార్ చోరీ చేస్తూ పట్టుబడ్డారు. అప్పట్లో టీటీడీ విజిలెన్స్ విభాగంలో ఎస్సైగా ఉన్న సతీశ్ కుమార్ ఫిర్యాదుతో తిరుమల ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అదే ఏడాది మే 30న రవికుమార్‌పై చార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారు. అయితే, తదనంతర పరిణామాల నేపథ్యంలో హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తును సీఐడీ చేపట్టింది. డిసెంబర్ 2వ తేదీలోగా దర్యాప్తు నివేదికను సమర్పించాల్సి ఉంది. ఈ కేసులో అత్యంత కీలకమైన విషయం ఏమిటంటే, తొలుత ఫిర్యాదు చేసిన ఎస్సై సతీశ్ కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఈ కేసుకు సంబంధించి విచారణ కోసం రైలులో తిరుపతి వస్తుండగా, ఆయన రైల్వే ట్రాక్‌పై శవమై కనిపించడం ఇటీవల తీవ్ర కలకలం రేపింది. ఈ నేపథ్యంలో సీఐడీ విచారణలో పలువురు ఉన్నతాధికారులను ప్రశ్నిస్తుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# గ్రీవెన్స్ పై ఎమ్మెల్యేలు అలసత్వం

**23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులకు నోటీసులు**

**నారా లోకేష్ సంచలన నిర్ణయం**



అమరావతి: తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ, మంత్రి నారా లోకేశ్ జోనల్ కో-ఆర్డినేటర్లతో మంగళవారం మంగళగిరిలోని పార్టీ హెడ్‌క్వార్టర్స్‌లో సమావేశం నిర్వహించారు. పార్టీపై నిర్లక్ష్యం, కార్యకర్తలను పట్టించుకోని నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసిన లోకేశ్, గ్రీవెన్స్ మీటింగులు నిర్వహించని 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులకు ఫార్మల్ నోటీసులు జారీ చేయాలని జోనల్ ఇన్‌చార్జ్‌లకు ఆదేశించారు. మంత్రులు, ఎమ్మెల్యేల్లో నిర్లక్ష్యం వద్దని నారా లోకేష్ స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలందరికీ న్యాయం చేయడం తన బాధ్యత అని స్పష్టం చేశారు. డిసెంబర్ 1 నుంచి పార్టీ శ్రేణులకు శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్టు ప్రకటించారు. అదే సమయంలో, 10 రోజుల్లో పార్టీ కమిటీల నియామకాలు పూర్తి చేయాలని, అంతకు ముందు అన్ని పెండింగ్ పోస్టులు భర్తీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొందరు నాయకులు కార్యకర్తలను, ప్రజలను విస్మరిస్తున్నారని లోకేష్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రీవెన్స్ డేస్ నిర్వహించకపోవడం, ప్రజా దర్బార్‌లు ఏర్పాటు చేయకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యమన్నారు. ఇలాంటి 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులు గుర్తించామని.. వారికి జోనల్ కో-ఆర్డినేటర్లు వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. క్రమశిక్షణా చర్యలు తీసుకునే ముందు ఇది ముందస్తు హెచ్చరిక అని స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలు ఎక్కువ మంది మంగళగిరి ప్రజా దర్బార్‌కు రావడం ఎందుకని ప్రశ్నించిన లోకేశ్, ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలో వారాంతాపు గ్రీవెన్స్ మీటింగులు నిర్వహించాలని, మంత్రులు కూడా టీడీపీ కార్యాలయం గ్రీవెన్స్ సెషన్లలో పాల్గొనాలని సూచించారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టపడిన కార్యకర్తలను మరచిపోకూడదన్నారు.



# దూసుకొస్తున్న సెన్యార్ తుఫాన్

**తుపాన్‌గా బలపడిన తీవ్రవాయుగుండం.**

**ఏపీకి వర్ష సూచన.. పలు జిల్లాలకు అలర్ట్**

**మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని వార్నింగ్**

**తుపాను ప్రభావంతో పలు జిల్లాల్లో వర్షాలు**

మలక్కా జలసంధి ప్రాంతంలో సెన్యార్ తుపాన్ గా బలపడిన తీవ్రవాయుగుండం. ఈ తుపానుకు 'సెన్యార్'గా నామకరణం చేశారు. 24 గంటల తర్వాత క్రమంగా బలహీనపడే అవకాశం ఉంది. విశాఖపట్నం, కోనసీమ, ఉత్తర తమిళనాడు ప్రాంతాల్లో 5 నుంచి 10 సెం.మీ. వర్షపాతం నమోదు కావొచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోతే జేసీల తోలు తీసేవాళ్లం: మాజీ సీఎం జగన్



పులివెందుల: 'కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు రైతులకు చేసింది ఏమీ లేదు.. రైతులకు గిట్టుబాటు ధర కల్పించలేకపోతున్నారు. నా హయాంలో జేసీలను పురమాయించి పంట కొనుగోళ్లు చేసేలా చేశాం. అలా చేయకపోతే వారి తోలు తీసేవాళ్లం' అని మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. వైఎస్సార్ కడప జిల్లా పులివెందుల పరిధిలోని బ్రాహ్మణపల్లె వద్ద అరటి తోటలను బుధవారం ఆయన ఎంపీ అవినాష్‌రెడ్డి, స్థానిక వైకాపా నేతలతో కలిసి పరిశీలించారు. అరటి సాగు చేస్తున్న కౌలు రైతు శ్రీనివాసులురెడ్డితో మాట్లాడారు. పొలంలోనే కాయలు మాగిపోతున్నాయని.. గిట్టుబాటు ధర దక్కట్లేదని రైతు చెప్పారు. అనంతరం జగన్ విలేకర్లతో మాట్లాడారు. 2024 మార్చిలో పులివెందులలో ఇంటిగ్రేటెడ్ అరటి ప్యాక్ హౌస్ ప్రారంభిస్తే.. విద్యుత్తు బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని దాన్ని పక్కన పెట్టారన్నారు. కూటమి ప్రభుత్వంలో కనీసం పెట్టుబడి సాయం అందట్లేదని, ఉచిత బీమాను కాలరాశారని ఆరోపించారు. వైకాపా హయాంలో 84 లక్షల మంది రైతులకు ఉచిత పంటల బీమా కింద రూ.7,400 కోట్లు అందిస్తే.. ప్రస్తుత ప్రభుత్వం కేవలం 18 లక్షల మందికి మాత్రమే పంటల బీమాకు అవకాశం కల్పించిందని విమర్శించారు. ఇప్పటికైనా రైతులకు న్యాయం చేయపోతే వైకాపా ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని జగన్ పేర్కొన్నారు.



# ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుండి ప్రారంభం

**విద్యార్థుల వివరాల్లో పొరపాట్ల సవరణకు బోర్డు కొత్త మార్గదర్శకాలు**

**30 వరకు నామినల్ రోల్స్ లో తప్పులు సరిచేసుకునే అవకాశం**

**తల్లిదండ్రులకు మెసేజ్‌లు పంపనున్న ఇంటర్ బోర్డు**

**విద్యార్థులకు అలర్ట్.. బోర్డు కొత్త మార్గదర్శకాలు..!**

2 లో

ఉదయం

## జనాభా లెక్కలకు భిన్నంగా రిజర్వేషన్లు

**హైకోర్టులో కేసు దాఖలు**

హైదరాబాద్ : తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు నగారా మోగింది. ఈ నేపథ్యంలో పంచాయతీ రిజర్వేషన్లపై పలువురు గ్రామస్తులు బుధవారం హైకోర్టును ఆశ్రయించారు. బీసీ జనాభా ఆధారంగా రిజర్వేషన్లు కేటాయించలేదంటూ ఒకరు పిటిషన్ వేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ తిమ్మనోనిపల్లి రిజర్వేషన్లపై మరో పిటిషన్ దాఖలైంది. వార్డులన్నింటిని ఎస్సీ, ఎస్టీలకే కేటాయించారంటూ ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీల కంటే బీసీల జనాభా అధికంగా ఉందంటూ ఇంకో పిటిషనర్ ఆరోపించారు.సంగారెడ్డి జిల్లాలో పలు గ్రామాల్లో సరైన రిజర్వేషన్ల పాటించడం లేదంటూ ఆంధోల్ మండలం రామసానిపల్లికి చెందిన మాజీ సర్పంచు ఆగమయ్య పిటిషన్ దాఖలు చేశారు. రిజర్వేషన్లను ఖరారు చేస్తూ ప్రభుత్వం జీఓ 46 తీసుకొచ్చిందని పిటిషనర్ పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 613 గ్రామ పంచాయతీలు ఉన్నాయని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. కానీ బీసీలకు 117 సర్పంచు స్థానాలనే రిజర్వు చేశారని చెప్పారు.సంగారెడ్డి జిల్లాలో బీసీ రిజర్వేషన్లు 19 శాతమే ఉందని పిటిషనర్ న్యాయవాది వెల్లడించారు. సంగారెడ్డి కలెక్టర్ జారీ చేసిన గెజిట్‌ను రద్దు చేసి మళ్లీ రిజర్వు చేసేలా ఆదేశించాలని కోర్టును పిటిషనర్ కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 17శాతం రిజర్వేషన్లు వస్తున్నాయని పిటిషనర్ పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ 46కు ఈ రిజర్వేషన్లు విరుద్ధంగా ఉన్నాయని మరో పిటిషనర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ పిటిషన్లను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవీదేవి బుధవారం విచారణ చేపట్టారు. తదపరి విచారణను రేపటికి అంటే.. గురువారానికి వాయిదా వేశారు.

## కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా.

హైదరాబాద్: అధికార కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ జెండా గద్దెలను గ్రామాల్లో కూల్చివేయాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కల్వకుంట్ల కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల అంశంపై అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు.పంచాయతీ ఎన్నికల్లో..అన్ రిజర్వుడు స్థానాల్లో అన్ని చోట్లా నామినేషన్లు వేయాలని బీసీలకు ఆమె సూచించారు. 42 శాతం రిజర్వేషన్లలో ప్రధాన దోషి బీజేపీ అని ఆరోపించారు. బీసీలకు మోసం జరుగుతుంటే..ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నుంచి రియాక్షన్ లేదని విమర్శించారు. ప్రతిపక్షం గురించి తాను మాట్లాడనని.. మాట్లాడితే బద్నాం చేస్తారన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పోరాటం చేసిందేమీ లేదని కుండ బద్దలు కొట్టారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన సరిగ్గా జరగలేదన్నారు. అందుకే బీసీలకు రిజర్వేషన్ల విషయంలో అన్యాయం జరిగిందని తెలిపారు. మంత్రులు,ఎమ్మెల్యేల ప్రమేయంతోనే ఈ రిజర్వేషన్లు ఖరారు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని స్వయంగా జిల్లా కలెక్టర్లే చెబుతున్నారన్నారు. బీసీ జనాభాను కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చేసి చూపిందని పేర్కొన్నారు. జిల్లాల వారీగా 5 శాతానికి పైగా బీసీ జనాభా తగ్గించి చూపించారని చెప్పారు.21శాతం మాత్రమే బీసీలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇచ్చిందని గుర్తు చేశారు. పంచాయతీ ఎన్నికలతో జనం బాట కార్యక్రమంలో స్వల్ప మార్పులు చేశామని చెప్పారు. పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు గ్రేటర్ పరిధిలో జనం బాట కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించామన్నారు. తనపై బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వరరెడ్డి ఎందుకు స్పందిస్తున్నారో అర్థం కాలేదన్నారు.

ఏదైనా ఆరోపణలు చేస్తే.. అర్థం పర్థం ఉండాలని పేర్కొన్నారు. తాను ఎవరిపైనో ఆరోపణలు చేస్తే.. మహేశ్వరరెడ్డి తనపై ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. తన ఆరోపణలపై స్పందించి.. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మంచి ఒరవడికి శ్రీకారం చుట్టారని అభిప్రాయపడ్డారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఆక్రమించిన భూమి తనకెందుకని ప్రశ్నించారు. ఆ భూమిని ప్రజలకు ఇస్తే సరిపోతుందని కవిత తెలిపారు.

## పాకిస్తాన్ జైల్లో ఇమ్రాన్ ఖాన్ హత్య..!!



న్యూఢిల్లీ: పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి, పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ పార్టీ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్‌ను అడియాలా జైలులో 'రహస్యంగా' చంపేశారని అఫ్ఘాన్ మీడియా ప్రకటించింది. అయితే, పాకిస్తాన్ ప్రభుత్వం, సైనిక అధికారులు ఈ ఆరోపణలను ఖండించారు. ఇమ్రాన్ ఖాన్ బతికే ఉన్నారని చెబుతోంది. ఆఫ్ఘన్ మీడియా చేసిన ప్రచారంతో రావల్పిండిలోని అడియాలా జైలు వద్ద వేలాది మంది పీటీఐ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. అఫ్ఘాన్ న్యూస్ వెబ్‌సైట్ 'అఫ్ఘానిస్తాన్ టైమ్స్' మంగళవారం రాత్రి సంచలన ప్రకటన చేసింది. "పాకిస్తాన్‌లోని విశ్వసనీయ మూలాలు తెలిపిన సమాచారం ప్రకారం, పీటీఐ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్‌ను అడియాలా జైలులో రహస్యంగా చంపేశారు. అతని శవాన్ని జైలు నుంచి బయటకు తరలించారు" అని ఆ వార్తలో పేర్కొన్నారు. ఈ ఆరోపణలు 'కాబుల్ ఫ్రంట్‌లైన్' వంటి ఇతర అఫ్ఘాన్ మీడియా ఔట్‌లెట్లలో కూడా విస్తృతంగా ప్రచారం అయ్యాయి. 'పాకిస్తాన్ సైన్యంలోని రహస్య వ్యక్తులు' ఇచ్చిన సమాచారం అని చెప్పుకున్నారు. కానీ ఎలాంటి ఆధారాలు లేవు. పాకిస్తాన్ అధికారులు ఈ ఆరోపణలను 'తప్పుడు వార్త'గా ఖండించారు. "ఇమ్రాన్ ఖాన్ క్షేమంగా ఉన్నాడని.. అతనికి ఎలాంటి హాని జరగలేదు. ఈ రూమర్‌లు ప్రజల్లో గందరగోళాన్ని సృష్టించడానికి ఉద్దేశించినవి" అని పాకిస్తాన్ సమాచార మంత్రిత్వ శాఖ అధికారులు ప్రకటించారు. అడియాలా జైలు సూపరింటెండెంట్ కూడా ఖాన్ ఆరోగ్యం బాగుందన్నారు. అతను తన ట్విట్టర్ ఖాతాను కూడా జైలు నుంచి నిర్వహిస్తున్నాడనే ఆరోపణలు తప్పు అని ఇస్లామాబాద్ కోర్టులో సోమవారం స్పష్టం చేశారు. పాకిస్తాన్ మొబైల్ ఆపరేటర్లు కూడా ఈ రూమర్‌లు 'ఫేక్ న్యూస్'గా గుర్తించి, వాటిని అడ్డుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ రూమర్ వల్ల పీటీఐ కార్యక్రతలు మండిపడ్డారు. మంగళవారం అడియాలా జైలు వద్ద వేలాది మంది సమావేశమై, ఖాన్ ఆరోగ్యం గురించి సమాచారం కోరుతూ నిరసనలు చేశారు. ఖాన్ సోదరి అలీమా ఖాన్, డాక్టర్ ఉజ్మా, నూరీన్ నియాజీలు జైలు గేటు వద్ద కూర్చుని ధర్నా చేశారు. అయితే, పోలీసులు వారిని బయటకు తీసుకెళ్లారు. 3 రోజులుగా మిమ్మల్ని ఇమ్రాన్ ఖాన్‌తో కలవనీయకుండా ఆపేశారు. అతనికి ఏమైందో తెలుసుకోవాలి అని అలీమా ఖాన్ మీడియా ముందు డిమాండ్ చేశారు. ఇమ్రాన్ ఖాన్ 2023 ఆగస్టు నుంచి అడియాలా జైలులో ఉన్నారు. అవినీతి, రాష్ట్ర ద్రోహం వంటి 20కి పైగా కేసుల్లో అతనిక శిక్ష విధించారు. గత నెలలో అతను సైనిక అధిపతి అసీమ్ మునీర్‌పై తీవ్రంగా విమర్శించాడు. డెమోక్రసీని చీల్చి, 'అసీమ్ లా'ను రుద్దుతున్నారు" అని ఖాన్ పేరిట జైలు నుంచి ప్రకటన విడుదల చేశారు. అయితే ఈ రూమర్‌ను నమ్మేవాళ్లు ఎక్కువగా ఉన్నారు. ఇమ్రాన్ ఖాన్‌ను బయటకు చూపించాలని డిమాండ్ చేసేవారు పెరుగుతున్నారు.

## భయాన్ని బలహీనపరుస్తున్నారు



హైదరాబాద్: ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రభుత్వం ఈ మధ్య వాహనాల రకాన్ని బట్టి.. 75 నుంచి 25 శాతం వరకు డిస్కౌంట్లు ఇస్తున్న విషయం తెలిసిందే. పేరుకుపోయిన పెండింగ్ చలాన్ల బకాయిలను రికవరీ చేసుకునేందుకు.. ప్రభుత్వం అప్పుడప్పుడు డిస్కౌంట్లు ఇస్తుంటుంది. ఇలా డిస్కౌంట్లు ఇవ్వడం వల్ల చట్టపరమైన పరిణామాల పట్ల ప్రజల్లో ఉన్న భయం, గౌరవం బలహీనపడతాయని హైకోర్టు వ్యాఖ్యానించింది. ముఖ్యంగా.. రాయితీలు ట్రాఫిక్ క్రమశిక్షణారాహిత్యాన్ని మరింత పెంచుతాయని, ప్రజలు నిబంధనలను ఉల్లంఘించినా ఏదో ఒక దశలో రాయితీ లభిస్తుందనే భావన పెరిగే అవకాశం ఉందని కోర్టు పేర్కొంది. ఈ-చలానా వ్యవస్థలో మార్పులు చేసి, ఉల్లంఘన వివరాలను స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించింది.ఇంటిగ్రేటెడ్ ఈ-చలానా వ్యవస్థను సవాల్ చేస్తూ హైదరాబాద్ తార్నాకకు చెందిన వి. రాఘవేంద్రచారి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ విచారించారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదిస్తూ.. ట్రిపుల్ రైడింగ్‌కు 1988 మోటారు వాహనాల చట్టం సెక్షన్ 128 రెడ్‌విత్ 177 ప్రకారం.. రూ. 100 నుంచి రూ. 300 మాత్రమే జరిమానా విధించాలి. కానీ దీనికి విరుద్ధంగా 2019 నిబంధన ప్రకారం.. రూ. 1000 విధిస్తున్నారని.. ఇది చెల్లదని వాదించారు. 2019లో సవరణ నిబంధనలను తెలంగాణ ప్రభుత్వం అన్వయించుకోకపోవడంతో.. 1988 నిబంధనల ప్రకారమే చలానా జారీచేయాల్సి ఉందన్నారు ప్రభుత్వ న్యాయవాది మహేశ్ రాజె తమ వాదనలు వినిపించారు. మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్ 200 కింద ట్రాఫిక్ ఉల్లంఘనలనేవి జరిమానా విధించదగ్గ నేరాలని తెలిపారు. అందుకు సంబంధించిన జరిమానాల వివరాలను వెల్లడిస్తూ ప్రభుత్వం 2007 జీవో 54 జారీ చేసిందని హైకోర్టుకు తెలిపారు. హైకోర్టు సూచనల మేరకు ప్రభుత్వం జరిమానాను పెంచుతూ 2011లో ఉత్తర్వులు జారీ చేసిందని.. ప్రస్తుత చలానా వ్యవస్థలో నిబంధనలన్నీ పొందుపర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. ట్రాఫిక్ ఉల్లంఘన జరిగినప్పుడు అది ఏ చట్టంలోని ఏ సెక్షన్ కింద ఉల్లంఘనగా పరిగణించబడిందనే వివరాలను చలానా జారీ సమయంలో స్పష్టంగా పొందుపరచగలిగే వ్యవస్థను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఈ మేరకు తీసుకున్న చర్యలు, వ్యవస్థ అభివృద్ధి ఏ దశలో ఉందో సమగ్ర నివేదికను డిసెంబర్ 9వ తేదీలోగా సమర్పించాలని హైకోర్టు హోంశాఖను ఆదేశించింది. ఈ సాంకేతిక మెరుగుదల కేంద్ర మోటారు వాహన నిబంధన 167 ప్రకారం తప్పనిసరి అని న్యాయమూర్తి గుర్తు చేశారు.

## సర్వీస్ రివాల్వర్ అమ్మేసిన ఎస్ఐ!

హైదరాబాద్: ఇటీవల ఓ పోలీస్ నిందితుడ్ని వదిలిపెట్టేందుకు అతడి వద్ద నుంచి ఏకంగా రూ.2 కోట్లు తీసుకోవడం దుమారం రేపింది. తాజాగా మరో పోలీస్ అధికారి తన సర్వీస్ రివాల్వర్‌ను అమ్మేయడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. హైదరాబాద్ లోని అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఘటన రాష్ట్ర పోలీసు విభాగంలో తీవ్ర కలకలం సృష్టించింది. సర్వీస్ రివాల్వర్‌ను ఎక్కడైనా తాకట్టు పెట్టి ఉంటాడన్న కోణంలోనూ విచారణ జరుగుతోంది. పోలీస్ స్టేషన్ లాకర్‌లో భద్రపరచాల్సిన దొంగల నుంచి రికవరీ చేసిన బంగారంతో పాటు, ఎస్సైకి కేటాయించిన సర్వీస్ తుపాకీ (రివాల్వర్) కూడా కనిపించకుండా పోవడం గమనార్హం. ఈ వస్తువులు అదృశ్యం కావడంతో, ఉన్నతాధికారులు కేసు నమోదు చేయించి, వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి టాస్క్‌ఫోర్స్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. 2020 బ్యాచ్‌కు చెందిన ఎస్సై భానుప్రకాష్ హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పలు పీఎస్‌లో పనిచేశాడు. ప్రస్తుతం అంబర్‌పేట్ పీఎస్ క్రైం ఎస్సైగా ఉన్నాడు. ఆ సమయంలో ఓ కేసులో రికవర్ చేసిన నాలుగు తులాల బంగారాన్ని తన డ్రాలో పెట్టాడు. కొన్ని రోజులకు అవి తీసి అమ్మేశాడు. బంగారాన్ని వాటి యజమానికి అప్పగిస్తానని చెప్పి నమ్మించి లోక్ అదాలత్‌లో కేసును క్లోజ్ చేయించాడు. కానీ వారికి ఎస్సై భాను ప్రకాష్ బంగారాన్ని తిరిగివ్వలేదు. ఉన్నతాధికారులకు విషయం తెలియడంతో అతడి మీద కేసును నమోదు చేసి సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది.భాను ప్రకాష్ చెక్ చేసి చూడగా అందులో సర్వీస్ రివాల్వర్ లేదని గుర్తించారు. కేవలం 9ఎంఎం బుల్లెట్లు కొన్ని ఉన్నాయని, ఇటీవల రికవరీ చేసిన బంగారం కూడా లేదని స్టేషన్ పోలీసులు ఉన్నతాధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లగా వారి ఆదేశాలతో కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఎస్ఐ భాను ప్రకాష్ తన వ్యక్తిగత ఆర్థిక అవసరాల కోసం ఈ వస్తువులను విక్రయించి ఉంటాడని పోలీసుల ప్రాథమిక విచారణలో భావిస్తున్నారు. ఎస్ఐ భానుప్రకాష్ ఆర్థిక సమస్యలకు కారణంగా బెట్టింగ్ అని తెలుస్తోంది. అతడు గ్రూప్ 1, గ్రూప్ 2 పోస్టులకు ప్రిపేర్ అవుతున్నానని చెప్పి తరచుగా సెలవులు తీసుకునేవాడని పోలీసులు తెలిపారు. బెట్టింగ్ లో అతడు అరకోటి రూపాయల పైగా నష్టపోయాడని, దాంతో ఆర్థిక సమస్యలు అతడ్ని వెంటాడాయి. ఈ క్రమంలో భానుప్రకాష్ ను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసు శాఖ ఇచ్చిన సర్వీస్ రివాల్వర్‌ను ఆర్థిక అవసరాలు తీర్చుకునేందుకు విక్రయించి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. కేసుల్లో రికవరీ చేసిన బంగారాన్ని సైతం వాటి యజమానికి ఇవ్వకుండా తానే విక్రయించి సొమ్ము చేసుకున్నాడని ప్రాథమిక విచారణలో తేలుతున్నాయి. ఇంతకీ సర్వీస్ రివాల్వర్ ఎవరికి విక్రయించాడు అనే కోణంలో విచారణ చేపట్టారు. పోలీసు శాఖ నిబంధనలు పాటించకపోగా, రూల్స్ ఉల్లంఘిస్తూ రివాల్వర్ అమ్మేయడంపై డిపార్ట్‌మెంట్ సీరియస్‌గా ఉంది. త్వరలోనే అతడిపై పూర్తి స్థాయిలో చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

## మరోసారి తగ్గిన బంగారం ధరలు

న్యూఢిల్లీ: గోల్డ్ లవర్స్ గుడ్ న్యూస్ అని చెప్పాలి. ఎందుకంటే.. గత రెండు, మూడు రోజులుగా బంగారం ధరలు తగ్గుతూ వస్తున్నాయి. పసిడి పరుగులు కాస్త తగ్గించినట్టుగా కనిపిస్తుంది. ఏడాది ఆరంభం నుండి ప్రజల్ని బెంబేలెత్తిస్తూ పరిగెత్తిన పసిడి ఇప్పుడు మెల్లిగా దిగివస్తున్నట్టుగా కనిపిస్తుంది. గత మూడు రోజులుగా బంగారం ధర తగ్గుతూ వచ్చింది. నవంబర్ 24 సోమవారం 24క్యారెట్ల బంగారం 10గ్రాములు రూ. 1,25,130 ఉండగా, అది స్వల్పంగా తగ్గింది. ఈ రోజుకు 1,25,120కి తగ్గింది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,25,660 పలుకుతోంది. అదే 22 క్యారెట్ల ధర రూ.1,15,190 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,70,900 లుగా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,25,120, 22 క్యారెట్ల ధర రూ.1,14690 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,62,900 లుగా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,25,270, 22 క్యారెట్ల ధర రూ.1,14,840 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,62,900 లుగా ఉంది. విజయవాడలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,25,840, 22 క్యారెట్ల ధర రూ.1,15,350 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,70,900 లుగా ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,25,120, 22 క్యారెట్ల ధర రూ.1,14,690 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,70,900 లుగా ఉంది. కేరళలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,25,120, 22 క్యారెట్ల ధర రూ.1,14,690 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,70,900 లుగా ఉంది. విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,25,120, 22 క్యారెట్ల ధర రూ.1,14,690 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,70,900 లుగా ఉంది. విజయవాడలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,25,120, 22 క్యారెట్ల ధర రూ.1,14,690 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,70,900

లుగా ఉంది. కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు. ఇకపోతే, ఇక్కడ పేర్కొన్న బంగారం ధరలు ఉదయం 8 గంటలలోపు అందిన సమాచారం మేరకు మాత్రమే.

## రవి సినిమాలు పైరసీ చేయలేదు

**ఐబొమ్మ కేసులో కొత్త ట్విస్ట్! విచారణలో కీలక విషయాలు వెల్లడి**

హైదరాబాద్:: తెలుగు సినీ పరిశ్రమ ఆర్థిక మూలాలను దెబ్బకొట్టి పైరసీ వెబ్ సైట్ ఐబొమ్మ కేసులో విచారణ వేగంగా కొనసాగుతోంది. ఐదురోజుల పోలీసు కస్టడీలో సైతం నిందితుడు రవి వద్ద నుంచి కీలక సమాచారాన్ని తెలంగాణ పోలీసులు రాబట్టారు. మరి కొన్ని విషయాల్లో ఇంకా క్లారిటీ రావాల్సిన అవసరం ఉంది. తాజా మరో వారం రోజులపాటు పోలీసు కస్టడీ కోరుతూ నాంపల్లికోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఇదిలా ఉంటే కేసులో రోజుకో ట్విస్ట్ వెలుగు చూస్తోంది. తాజాగా నిందితుడు రవి ఏ సినిమాలు పైరసీ చేయలేదంటూ మరో బాంబు పేల్చారు పోలీసులు. ఐబొమ్మ, బప్పం పైరసీ వెబ్ సైట్‌ల ద్వారా చట్టవిరుద్ధంగా సినిమాలను పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉంచడంతోపాటు, ఆయా వెబ్ సైట్ల ద్వారా గేమింగ్ యాప్‌లు, బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేస్తూ కోట్ల రూపాయలు సంపాదించిన మాట వాస్తవమేనని, కానీ అప్పుడే విడుదలైన కొత్త సినిమాలను పైరసీ చేయడంలో ఐబొమ్మ వెబ్ సైట్ నిర్వాహకుడు రవికి ఎటువంటి ప్రమేయం లేదని తేల్చినట్లు సమాచారం. మూవీ రూల్స్ , తమిళ్ ఎంవీ ద్వారా పైరసీ సినిమాలను కొనుగోలు మాత్రమే రవి చేసేవాడని, అలా కొనుగోలు చేసిన కొత్త సినిమాలు క్వాలిటీ తక్కువగా ఉండేవని, అలా పూర్ క్వాలిటీతో కొన్న పైరసీ సినిమాలను టెక్నాలజీ ఉపయోగించి, హెచ్ డీ క్వాలిటీలోకి మార్చి ఐబొమ్మ, బప్పం వెబ్ సైట్‌లో పోస్ట్ చేసేవాడని తేల్చారు. దీంతో సినిమా పైరసీ కేసుల నుంచి ఐబొమ్మ రవికి కాస్త ఊరట లభించినట్లయ్యింది. కానీ గేమింగ్ యాప్‌లు ప్రమోట్ చేయడం, బెట్టింగ్ యాప్ లను తన వెబ్ సైట్ ల ద్వారా ప్రమోట్ చేయడం ద్వారా కోట్లాది రూపాయలు సంపాదించడంతో రవి అడ్డంగా బుక్కైనట్లయ్యింది. ఐబొమ్మ రవి పోలీసులకు చిక్కడానికి కారణం తన గొయ్యి తానే తవ్వుకోవడం. తన డొమైన్‌ను తన సొంత అడ్రస్, ఈమెయిల్ ఐడీ, క్రెడిట్ కార్డు ఉపయోగించి కొనుగోలు చేయడమే రవి ఈజీగా ఖాకీలకు చిక్కేలా చేసింది. మొదట ఎన్‌జలా అనే కంపెనీ ద్వారా డొమైన్ రిజిస్ట్రేషన్ చేసిన రవి, ఐపీ వాల్యూమ్ అనే కంపెనీ ద్వారా హోస్టింగ్ వ్యవహారాలు మ్యానేజ్ చేసేవాడు. కంటెంట్ మ్యానేజ్మెంట్ సిస్టమ్ ద్వారా ఈ మొత్తం వ్యవస్థను నడిపించేందుకు ఔట్ సోర్సింగ్ టీమ్ ఏర్పాటు చేసినట్లుగా నిర్ధారించారు. ఇలా వీళ్లెవరికీ రవితో సంబంధాలు లేవు. ఎవరెవరు, ఎక్కడి నుంచి ఎవరి కోసం పని చేస్తున్నారో తెలియకుండా ఈ మొత్తం వ్యవహారం నడిపించాడు.ఐబొమ్మ వెబ్ సైట్‌లోకి వెళ్లి సినిమా లింక్‌పై క్లిక్ చేయగానే వెంటనే యూజర్స్ ను గేమింగ్ యాప్, బెట్టింగ్ యాప్‌లకు రీడైరెక్ట్ చేసేలా బప్పం, ఐబొమ్మ పైరసీ వెబ్ సైట్లను డిజైన్ చేశాడు. అలా యూజర్ ఎంగేజ్మెంట్ ఆధారంగా బెట్టింగ్, గేమింగ్ యాప్ కంపెనీలు రవికి డబ్బులు చెల్లించేవి. లక్ష వ్యూవర్స్‌కు ఇంత మొత్తంలో డబ్బు చెల్లించేలా ముందుగానే మాట్లడుకునేవాడు. అలా ఆయా కంపెనీల నుంచి వచ్చిన డబ్బును ఇండియాలో తన బ్యాంక్ అకౌంట్‌కు మళ్లించేవాడు. అలా వచ్చిన డబ్బును వచ్చినట్లు మంచినీళ్లలా విదేశీ పర్యటనల కోసం ఖర్చు చేసేవాడట. ఇలా పైరసీ సినిమాలు మాత్రమే కొనలేదుకానీ, మిగతా చట్టవిరుద్ధమైన గేమింగ్ యాప్ ప్రమోషన్‌లతో కోట్లు దండుకోవడం నిందితుడి కొంపముంచింది.

## అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగం

న్యూఢిల్లీ: దాదాపు 5 ఏళ్ల తరువాత భారత్, చైనా మధ్య సంబంధాలు కుదట పడుతున్నాయని భావిస్తున్న తరుణంలో మరో వివాదం మొదలైంది. అరుణాచల్ ప్రదేశ్ గురించి చైనా చేసిన రెచ్చగొట్టే ప్రకటనపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ చైనాకు సమాధానమిస్తూ.. అరుణాచల్ ప్రదేశ్ భారతదేశంలో అంతర్భాగమని, విడదీయరాని భాగమని అన్నారు. చైనా చేసే ఏ ప్రకటన కూడా ఈ వాస్తవాన్ని మార్చలేదని స్పష్టం చేశారు.అరుణాచల్ ప్రదేశ్ కు చెందిన ఒక భారత పౌరుడిని ఏకపక్షంగా నిర్బంధించినందుకు సంబంధించి చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ చేసిన ప్రకటనలు చూశాం. ఆమెకు చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్ ఉంది. షాంఘై అంతర్జాతీయ విమానాశ్రయం నుండి జపాన్‌కు తన తదుపరి ప్రయాణం చేయాల్సి ఉంది. నిర్బంధం సమస్యను చైనాతో గట్టిగా లేవనెత్తాం. అంతర్జాతీయ విమాన ప్రయాణాన్ని నియంత్రించే అనేక నిబంధనలను ఉల్లంఘించిన వారి చర్యపై చైనా అధికారులు ఇంకా మాకు క్లారిటీ ఇవ్వలేదు" అని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.చైనా అధికారుల చర్యలు తమ దేశ నిబంధనలను కూడా ఉల్లంఘిస్తున్నాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. అన్ని దేశాల పౌరులకు 24 గంటల వరకు వీసా రహిత ప్రయాణానికి అనుమతిస్తుంది. బ్రిటన్‌లో నివసిస్తున్న భారత పౌరురాలు పేమా వాంగ్‌జోమ్ థోంగ్‌డోక్ నవంబర్ 21న లండన్ నుండి జపాన్‌కు వెళుతున్నారు. ఆమె మూడు గంటల పాటు నిర్ణయించిన స్టాప్ ఒక పీడకలగా మారింది.

ఇమ్మిగ్రేషన్ అధికారులు ఆమె పాస్‌పోర్ట్‌ను అరుణాచల్ ప్రదేశ్ ఆమె జన్మస్థలం అని రాసి ఉండటం వల్ల చట్టవిరుద్ధమని ప్రకటించారని పేర్కొన్నారు.

## ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుండి ప్రారంభం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఇంటర్ బోర్డు పరీక్షల పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో, ప్రతీ సంవత్సరం పరీక్ష ఫీజు చెల్లింపు సమయంలో విద్యార్థుల వ్యక్తిగత వివరాలు, విద్యా సంబంధిత వివరాలు తప్పుగా నమోదు కావడం ఒక పెద్ద సమస్యగా మారుతోంది. పేరు, తండ్రి పేరు, గ్రూపు, మాధ్యమం, భాషా సబ్జెక్టులు వంటి కీలక అంశాల్లో తేడాలు రావడం వల్ల పరీక్ష సమయాన విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటారు.గతంలో పరీక్ష కేంద్రాల్లోనే విద్యార్థులు ఓఎంఆర్ పత్రాల్లో తప్పులు సవరించుకునే అవకాశం ఉండేది. చాలా సందర్భాల్లో తెలుగు స్థానంలో హిందీ ముద్రించబడడం, గ్రూప్ మారడం, తల్లిదండ్రుల పేర్లు తప్పుగా రావడం వంటి సమస్యల్ని అప్పటికప్పుడు సరిచేసుకునే అవకాశం ఉండేది. అయితే ఈసారి పరీక్ష కేంద్రాల్లో అలాంటి అవకాశం ఉండదని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. దీనికి బదులుగా, ఈ విద్యా సంవత్సరం నుంచి పరీక్షలకు ముందుగానే వివరాల సవరణకు అవకాశం కల్పించనుంది. ఇందుకోసం డీఐఈవోలకు మరియు కాలేజీ ప్రిన్సిపాళ్లకు బోర్డు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసింది. పరీక్షలకు హాజరయ్యే ప్రతి విద్యార్థికి కాలేజీ ప్రిన్సిపాళ్లు నామినల్ రోల్స్‌ను చూపించి, అందులో ఉన్న అన్ని వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకోవాల్సి ఉంటుంది. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను కూడా కాలేజీలకు పిలిపించి వివరాలను క్రాస్ చెక్ చేయించి సంతకాలు తీసుకోవాలని సూచించింది. ఈ ప్రక్రియ ద్వారా ఓఎంఆర్ పత్రాల్లో వచ్చే పొరపాట్లను ముందుగానే పూర్తిగా నివారించవచ్చని బోర్డు భావిస్తోంది. అంతేకాక, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఇంటర్ కాలేజీల్లో చదువుతున్న దాదాపు 10 లక్షల మంది విద్యార్థుల తల్లిదండ్రులకు పరీక్షల ఫీజులు, గడువులు, నామినల్ రోల్స్ పరిశీలన, ప్రాక్టికల్స్ షెడ్యూల్ వంటి సమాచారాన్ని ఎస్ఎంఎస్‌ల రూపంలో పంపించాలనే నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే పరీక్షల ఫీజు చెల్లించిన విద్యార్థులకు నవంబర్ 30 వరకు తమ నామినల్ రోల్స్‌లో ఉన్న పొరపాట్లను సవరించుకునే అవకాశం కల్పించింది. ఫీజు గడువు ముగిసిన తరువాత కూడా మరోసారి సవరణ అవకాశం ఇవ్వనున్నట్లు బోర్డు తెలిపింది.ప్రస్తుతం 92!! మంది విద్యార్థులు ఇప్పటికే పరీక్ష ఫీజులు చెల్లించడంతో, వివరాల ధృవీకరణ ప్రక్రియ త్వరగా పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ విధంగా, ఇంటర్ బోర్డు విద్యార్థుల వివరాలను ఖచ్చితంగా సరిచేసుకునే అవకాశం అందించి, పరీక్షల సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను ముందుగానే నివారించడానికి చర్యలు చేపట్టింది.

## దూసుకొస్తున్న సెన్యార్ తుఫాన్

అమరావతి: నైరుతి బంగాళాఖాతం, దక్షిణ శ్రీలంక, హిందూ మహాసముద్రం మీదుగా అల్పపీడనం కొనసాగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.ఇది రాబోయే 12 గంటల్లో ఉత్తర- వాయువ్య దిశగా కదులుతూ తీవ్రఅల్పపీడనంగా మారే అవకాశం ఉందంది. ఆ తదుపరి 24 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వివరించింది. మలక్కా జలసంధి ప్రాంతంలో సెన్యార్ తుపాన్ గా బలపడిన తీవ్రవాయుగుండం. ఈ తుపానుకు 'సెన్యార్'గా నామకరణం చేశారు. 24 గంటల తర్వాత క్రమంగా బలహీనపడే అవకాశం ఉంది. విశాఖపట్నం, కొనసీమ, ఉత్తర తమిళనాడు ప్రాంతాల్లో 5 నుంచి 10 సెం.మీ. వర్షపాతం నమోదు కావొచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. తమిళనాడులో పలు జిల్లాలకు అలర్ట్ ప్రకటించారు. మలక్కా జలసంధి ప్రాంతాల్లో తీవ్రవాయుగుండం కొనసాగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతూ ఈరోజు తుపానుగా బలపడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతూ మరింత బలపడే అవకాశం ఉందని వెల్లడించింది. గురువారం నుంచి మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని హెచ్చరించింది.అల్పపీడనం, తుపాను ప్రభావంతో శనివారం నుంచి మంగళవారం వరకు (నవంబర్ 29 నుంచి డిసెంబర్ 2) కోస్తాంధ్ర, రాయలసీమలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వరి కోతలు జోరుగా సాగుతున్న క్రమంలో వెంటనే కుప్పలు వేసుకోవాలని విపత్తుల నిర్వహణ శాఖ సూచించింది.పండిన ధాన్యాన్ని తడవకుండా భద్రపరచుకోవాలని, తడిసిన గింజలు మొలకెత్తకుండా, నాణ్యత కోల్పోకుండా జాగ్రత్త పడాలి సూచించింది. రంగుమారకుండా ఉండేందుకు పూర్తిగా పట్టాలతో కప్పి ఉంచాలని అన్నదాతలకు సూచించింది.

## బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ కు త్వరలో కార్యరూపం



**హైదరాబాద్-చెన్నై బుల్లెట్ ట్రైన్**

హైదరాబాద్: చెన్నై- హైదరాబాద్ వాసుల బుల్లెట్ రైలు కల త్వరలో సాకారం కానుంది. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైలు మార్గం ప్రాజెక్టు తుది అలైన్‌మెంట్ నివేదికను దక్షిణ మధ్య రైల్వే తమిళనాడు ప్రభుత్వానికి సమర్పించింది. ఇది ఇంటర్ సిటీ ప్రయాణంలో విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి చెన్నైకి రైలు ప్రయాణానికి దాదాపు 12 గంటలు పడుతోంది. కొత్త హైస్పీడ్ మార్గం అందుబాటులోకి వస్తే ఈ సమయం గణనీయంగా తగ్గి కేవలం 2.20 గంటలకు చేరుకుంటుంది.తమిళనాడు ప్రభుత్వం కోరిక మేరకు గతంలో గూడూరు మీదుగా ఉన్న ప్రణాళికను మార్చి తిరుపతిలో స్టేషన్‌ను చేర్చారు. తమిళనాడు రాష్ట్ర పరిధిలో మొత్తం రెండు స్టేషన్లు ప్రతిపాదించారు. తమిళనాడులో చెన్నై సెంట్రల్, చెన్నై రింగు రోడ్డు స్టేషన్ ఉంటాయి. అయితే వాణిజ్య, రవాణా సౌలభ్యం కోసం, రైల్వే శాఖ ప్రతి స్టేషన్ చుట్టూ దాదాపు 50 ఎకరాల స్థలాన్ని కోరింది.సమగ్ర ప్రాజెక్టు నివేదికపై ప్రభుత్వ ఆమోదం లభించిన నెలలోపు తుది నిర్ణయం తీసుకుంటామని చెన్నై యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ తెలిపింది. ఈ హైస్పీడ్ నెట్‌వర్క్ నిర్మాణంలో తమిళనాడు పరిధిలో 12 కి.మీ.ల సొరంగ మార్గం ఉండనుంది. ఈ ప్రాజెక్టుకు మొత్తం 223.44 హెక్టార్ల భూమి అవసరం కాగా, ఇందులో అటవీ భూమి లేదని రైల్వే అధికారులు ధృవీకరించారు. ఈ మార్గం దాదాపు 65 రోడ్లు, 21 హైటెన్షన్ విద్యుత్తు లైన్లను దాటాల్సి ఉంటుంది. ప్రభుత్వ కన్సల్టెన్సీ సంస్థ రైట్స్ లిమిటెడ్ నిర్వహించిన సర్వేల ఆధారంగా ఈ అలైన్‌మెంట్ రూపొందించారు.దక్షిణాదిన ప్రణాళికలో ఉన్న రెండు హైస్పీడ్ మార్గాలలో ఇది ఒకటి కాగా, రెండోది హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌గా ఉంది.

# విద్యా వ్యవస్థకు వీకే ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వెల్లడి**

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, నవంబర్ 26 :**




వాసుదైక కుటుంబం (వీకే) యూనివర్సల్ ఫ్యామిలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిడుగురాళ్ల మన్యం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని బాలికలకు, ఉచితంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బుధవారం పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలంలోని వివిధ పాఠశాలలలో చదువుతున్న అత్యంత, అర్హత కలిగిన 51 మంది బాలికలకు సైకిళ్లు అందజేశారు. వీకే ఫౌండేషన్ ముఖ్యంగా తల్లిలేని లేదా తల్లిదండ్రులు లేని ప్రతిభావంతమైన బాలికల విద్యాభివృద్ధి పై దృష్టి కేంద్రీకరించడం వికే ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమానికి గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తన ప్రసంగానికి కొనసాగిస్తూ వాసుదైక కుటుంబం అంటే ప్రపంచం మొత్తం ఒకే కుటుంబం అనే భారతీయ ధర్మసూత్రం అని ఎమ్మెల్యే యరపతినేని అన్నారు. ఈ ఆలోచనను కార్యరూపంలో చూపుతున్న వీకే ఫౌండేషన్ సేవాభావం అభినందనీయం అని ఎమ్మెల్యే అన్నారు. బాలికల విద్యను ప్రోత్సహించడం అంటే సమాజాన్ని బలపరచడం అన్నారు. వీకే ఫౌండేషన్ చేస్తున్న పనులు భవిష్యత్తు తరాలకు గొప్ప దారిదీపాలు, అని ప్రశంసించారు.

ఈ కార్యక్రమానికి స్పాన్సర్‌గా ముందుకు వచ్చిన బెంగళూరుకు చెందిన ఎన్ బి ఎఫ్ సి, క్రేజీబీ సంస్థ సామాజిక బాధ్యతకు మంచి ఉదాహరణ,అని ఎమ్మెల్యే అన్నారు. ప్రైవేట్ సంస్థలు ఇలా ముందుకొస్తే మన ప్రాంతంలోని విద్యార్థుల భవిష్యత్తు మరింత మెరుగవుతుంది అని పేర్కొన్నారు.

వీకే ఫౌండేషన్ డైరెక్టర్ రేళ్ళ జనకి రామారావు మాట్లాడుతూ, వీకే ఫౌండేషన్ గత 3 సంవత్సరాలుగా సేవలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. ప్రస్తుతం 4 రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తూ ఉందన్నారు. గ్రాడ్యుయేషన్ చేస్తున్న 150 మంది బాలికలు ఫౌండేషన్ సహాయంతో చదువుకుంటున్నారని తెలిపారు.

అదేవిధంగా, ఈ ఏడాది 500 సైకిళ్లు, సుమారు రూ. 25 లక్షల విలువైనవి, డిసెరవింగ్ గర్ల్స్ స్టూడెంట్స్ కు పంపిణీ చేసినట్లు వివరించారు. ఈ రోజు జరిగిన కార్యక్రమం క్రేజీబీ (క్రాఫ్టీటయే) ఉదార సహకారంతో నిర్వహించబడిందని తెలిపారు.భవిష్యత్తులో మరింత మంది బాలికలకు దీర్ఘకాలిక విద్యా సహాయం అందించడానికి ఫౌండేషన్ కట్టుబడి ఉందన్నారువీకే ఫౌండేషన్ ప్రధాన లక్ష్యం బాలికలు తమ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసే వరకు ఆర్థిక, విద్యా, మార్గదర్శక సహాయం అందించడం, తద్వారా వారికి విద్య ఆధారంగా భవిష్యత్తును నిర్మించుకునే శక్తినివ్వడం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కి, లబ్ధిదారులైన బాలికలకు, అలాగే సహకరించిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు వీకే బృందం హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపింది.

# పాములపాడులో ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈ దేశ పౌరులుగా ప్రతిజ్ఞ చేస్తున్నాంభారత రాజ్యాంగాన్ని తొలిచేలా నేడు గ్రంథం చుట్టూ మత చెదపురుగులు చేరాయిరాజ్యాంగాన్ని తినేసి సొంత రాజ్యాంగం అమలు చేయాలని కుట్రలు పన్నుతున్నాయిభారత రాజ్యాంగం కేవలం పుస్తకం కాదు.. ప్రతి పౌరుడికి దక్కిన వాగ్దానంరాజ్యాంగాన్ని మార్చే ఎలాంటి కుయుక్తులను అనుమతించేది లేదు:-ప్రజాసంఘాల నాయకులుపాములపాడు మండల కేంద్రమైన పాములపాడులో, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో 76వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు-నల్లమల.అబ్రహం, సామాజిక రాయలసీమ రాష్ట్ర సాధన సమితి అధ్యక్షుడు-డాక్టర్ డి.నాగన్న, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు కలబండి.నాగరాజు, ఎమ్మార్పీఎస్ %డ% ఎంఎస్పి జిల్లా నాయకుడు కోట.ప్రభాకర్, బీసీ ఐక్య సంఘం అధ్యక్షుడు గట్టు. శంకర్ గౌడ్, మండల కో-అప్టెడ్ మెంబర్-సయ్యద్.ముర్తుజాఅలీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు-సయ్యద్.షేక్షాఅలి, వైఎస్ఆర్సిపి మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు-సయ్యద్ బాష, మాల మహానాడు నాయకుడు కే.బాలస్వామి, జాతీయ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి-డాక్టర్ బత్తుల.సంజీవరాయుడు, తదితర ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరాని తనం, కుల వ్యవస్థను రూపుమాపిన మహనీయుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అన్నారు.దేశ పౌరులందరికీ పేరుపేరునా భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.కోట్లాది భారతీయుల ఆశయాలను, వారి హక్కులను, స్వేచ్ఛను, గౌరవాన్ని, న్యాయాన్ని కాపాడేది మన భారత రాజ్యాంగం అని అన్నారు.పేదలైనా, ధనికులకైనా, ఏ కులమైన, ఏ మతమైనా అందరు కూడా రాజ్యాంగం దగ్గర సమానమే అని అన్నారు.రాజ్యాంగం కేవలం పుస్తకం కాదు ప్రతి పౌరుడికి దక్కిన అరుదైన గొప్ప వాగ్దానం అని అన్నారు. దేశ ప్రజలకు దశ-దిశ కల్పించిన పవిత్ర గ్రంథాన్ని తొలిచేలా చుట్టూ నేడు మతతత్వ బిజెపి పార్టీలు, దానికి మద్దతు ఇచ్చే పార్టీలు చెద పురుగులుగా చేరాయనీ ఆవేదన వ్యక్తం చేశారు.వీరందరూ కూడా భారత రాజ్యాంగాన్ని తినేసి, చరిత్రను రూపు మాపాలని చూస్తున్నాయన్నారు. సొంత రాజ్యాంగాన్ని లిఖించాలని కుట్రలు చేస్తున్నాయన్నారు. ప్రజల హక్కులను హరించి మత ఛాందసవాదాన్ని రెచ్చగొట్టాలని పన్నాగాలు పన్నుతున్నాయన్నారు. రాజ్యాంగం సురక్షితంగా ఉన్నంతకాలం ప్రజల హక్కులు సురక్షితం ఉంటాయన్నారు.భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈ దేశ పౌరులుగా ప్రతిజ్ఞ చేస్తున్నాం మని రాజ్యాంగంపై జరిగే దాడిని ఎదుర్కోవడం, రక్షించడంలో మొదటి స్థానంలో నిలబడటం నా కర్తవ్యం అని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.రాజ్యాంగాన్ని మార్చే ఎలాంటి కుయుక్తులను అనుమతించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకుడు జి.సాయికృష్ణ, ఎమ్మెస్పి మండల నాయకుడు జే.శ్రీనివాసులు, వైయస్సార్సీపి మండల నాయకుడు మురహరి. రాజన్న, బాలకచెర్ల ఉపసర్పంచ్-నరసింహులు గౌడ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొల్లెద్దుల. మోహన్, కొత్తపల్లి నాయకుడు బలరాం, టిడిపి నాయకుడు సుంకన్న, శివుని పార్టీ నాయకులు బాలయ్య, ఏసన్న, వికలాంగుల సంఘం అధ్యక్షుడు శీలం.శ్రీనివాస్, సేవా భారతి యూత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు- ఎస్. షర్ఫుద్దీన్ అలి, మాల మహానాడు మండల నాయకుడు- ఎస్.యేసన్న, తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

# మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు చేసినటువంటి అవినీతిపై విచారణ జరిపించే జైలుకు పంపిస్తాం. వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి**








సార్ ను జైలుకు పంపడం ఖాయం. అవినీతి, అక్రమాలను వెలికితిసాం .రెండున్నర ఎకరాల భూ కబ్జా. నిజం కద.

అక్రమాలపై ఎఫ్.ఆర్.లు చేయించాం

దమ్ము ధైర్యం ఉంటే దేవుని ఎదుట అవినీతికి,అక్రమాలకు పాల్పడలేదని ప్రమాణం చేయాలని డిమాండ్.అవినీతి అక్రమాలకు పాల్పడ్డ నాయకులు జైలుకు వెళ్లడం ఖాయమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చి 2వతేది వనపర్తి పర్యటనలో భాగంగా శంకుస్థాపన చేసిన సుమారు రూ.2వేల 25 కోట్ల విలువగల అభివృద్ధి పనులకు(ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా స్కూల్,ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాల,500బెడెడ్ ప్రభుత్వ అసువత్రి,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం,మహిళా పోలిటెక్నిక్ వాసతిగృహం) మంగళవారం ఎమ్మెల్యే మేఘారెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా అయన మీడియాతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి మాటన అవినీతికి పాలుపడ్డారే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు.నిన్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కాంగ్రెస్ పై విమర్శించడం హాస్యాస్పదం అన్నారు.తాము ఎన్నికలకు ముందు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి చేసిన అవినీతి అక్రమాలు,భూకబ్జాలు,బీసీ లపై పెట్టిన అక్రమ కేసులు కవిత ఉటంకించారే తప్ప కొత్తగా ఏమీ మాట్లాడలేదన్నారు.తామా అధికారంలోకి వస్తే అవినీతి అక్రమాలనుబయటపెడతామన్నమాట పై నిలబడ్డామన్నారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కబ్జాపెట్టిన 2.20ఎకరాలభూమిని,మహమాదాపూర్ శివారులో తాను అక్రమంగా వినియోగిస్తున్న ఉచిత విధ్యుత్,నీటి సరఫరాను తాను అధికారంలోకి వచ్చిన తొలగించానన్నారు. పెద్దమందడి మండల, వెల్టూరు చెరువు అక్రమ నీటి దోపిడీ ని నిలువరించామని తెలిపారు.పెద్దమనిషి,వారి దత్త పుత్రుల పై కేసులు నమోదు అయ్యాయని,సమయం వచ్చినప్పుడు వివరాలను బయటపెదాత మన్నారు. అనుచరుల కోరిక మెరకు సార్ ను జైలు కు పంపుతామన్నారు .పంచాయతీ (రూ.100 కోట్లు),రోడ్డుభవానలు(రూ.90 కోట్లు) శాఖల పరిధిలోని రహదారుల పనులకు టెండర్ల ప్రక్రియపూర్తి అయిన పనులను మొదలుపెడతామని ఎమ్మెల్యే తెలిపారు.కాంగ్రెస్ పార్టీ,తన అధికారం లోకి వచ్చిన రెండేళ్లు సమయంలో వనపర్తి

నియోజకవర్గంలో మొత్తంగా 2వేల 2వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులను తెచ్చామని వివరించారు. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి విషయంలో

గత తొమ్మిది సంవత్సరాల జరిగిన అభివృద్ధి,

రెండున్నర

సంవత్సరాలలో కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.తాను అవినీతి అక్రమాలకు పాల్పడుకుంటే దేవుని ఎదుట ప్రమాణం చేయాలని ఎమ్మెల్యే మెగా రెడ్డి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని డిమాండ్ చేశారు.

# నాలుగు సంవత్సరాల ఐక్యవేదిక పోరాటానికి పాత బస్టాండును అధికారులు ఓపెన్ చేశారు.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



కానీ కనీస సౌకర్యాలు మరిచారు. ఈ విషయమై %R.M% కి వినతి పత్రాన్ని డి. ఎం కు సమర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక.

ఈరోజు రీజినల్ మేనేజర్ వనపర్తి వస్తున్నారని తెలిసి పాత బస్టాండులో కావలసిన కనీస సౌకర్యాలను వెంటనే కల్పించాలని కోరుతూ %R .M% వచ్చిన వెంటనే వారికి మేమిచ్చిన వినపత్రం సమర్పించాలని డి.ఎం ని కోరడం జరిగింది. పాత బస్టాండ్ ముందు ఉన్న కాలువలో చెత్త పేరుకుపోయిందని, ప్రయాణికులకు నీటి సౌకర్యం కల్పించాలని, చుట్టూ ఉన్న మట్టి దిబ్బలు, చెత్తాచెదారం శుభ్రం చేయాలని, ముఖ్యంగా సి.సి రోడ్డు వేయాలని, అన్ని బస్సులు పాత బస్టాండ్ లోకి వెళ్లాలని , అక్కడ పార్కింగ్ చేసిన ప్రైవేటు వాహనాలను తొలగించాలని, ప్రయాణికులకు కూర్చోవడానికి తగిన సౌకర్యం, నీడ కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా"సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి సతీష్, రామస్వామి,శివకుమార్, రాము, కొత్తగొల్ల శంకర్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



సిరివెళ్ల మండల పరిధిలోని ఎర్రగుంట్లలోని %SGTRM% ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారని కళాశాల ప్రిన్సిపర్ డాక్టర్%G%. ఇంద్రావతి తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ - ప్రపంచం అనేక దేశాలు విపరీతమైన ప్రమాదాలకు గురవుతున్న ఈ కాలంలో మన దేశం స్థిరంగా ఉండడానికి రాజ్యాంగమే శ్రీరామరక్ష అని వర్ణించారు.చరిత్ర అధ్యాపకుడు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సమాన అవకాశాలుఅని వర్గాల ప్రజలు సోదరభావంతో మొలగటానికి మనకు రాజ్యాంగందారి చూపించిండన్నారు.వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జనార్ధనుడు మాట్లాడుతూ ఈ సందర్భంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు శ్లాఘనీయం అన్నారు. అంబేద్కర్ ప్రపంచ మేధావని వారు రాజ్యాంగం డ్రాంపింగ్ కమిటీ చైర్మన్గా ఉండటం వల్ల ప్రపంచంలోని ఉన్నతరాజ్యాన్ని పొందగలిగామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకుడు, అధ్యాపకేతర సిబ్బంది శివప్రసాద్, గురురమేష్ తదితులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎత్తిచూపకుండా కవిత నాపై దుర్భాషలాడటం ఎంతవరకు సమజసం సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకోబోతోంది..కానీ 720 మంది రైతులు ఆత్మహత్యాలు చేసుకున్నారు రైతంగం విషయం లో ప్రభుత్వం పూర్తిగా విఫలం..పాలమూరు రంగారెడ్డి 10% పనులు పూర్తి చేస్తే అయిపోతుంది కానీ పాలమూరు బిడ్డ ఎందుకు రేవంత్ ఎందుకు స్పందిస్తలేదు కవిత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపకుండా నాపై దూర్బాషాలడడం ఎంతవరకు సమంజసం నేను వక్క సారి కూడా కవిత ను పల్లెతుమాటను అనలేదు...డూప్లికేట్ కాంగ్రెస్ వాళ్లు నాపై సోషల్ మీడియా లో కాబాలని బ్లేమ్ చేస్తున్నారు కవిత ఎవరిని సంతోషాపెట్టాలని నన్ను దూర్బాషా లాడుతుందో తెలుస్తలేదు నేను కక్షపురుతంగా కేసులు ఎవరి మీద పెట్టించలేదు అలావుంటే నిరూపించండి కావాలని అసత్య ఆరోపణలు చేయవద్దు నేను ఎంతో మంది విద్యార్థులను స్వంత ఖర్చులతో చదివించిన సందర్భాలు ఉన్నాయి కానీ అవి నేను ప్రచారం చేసుకోలేదునేను గతంలో న్యాయవాది గా ఉన్నప్పుడు పెబ్బేరు సంత విషయం లో 2003,2007,లో పూజారులకే చందుతుందని తీర్పు వచ్చింది కానీ నేను కబ్జాచ్చేశానానడం అసత్యప్రచారం.పూర్తి విషయ పరిజ్ఞానం లేకుండా నేను దేవుడి మాన్యాన్ని కబ్జా చేశాహనని ఆరోపణలు కవిత చేయడం సిగ్గుచేటు...మాప్రభుత్వం ఇప్పుడు లేదు గదా ఇప్పుడు నాపై ఆయొక్క నేరఆరోపణలు రుజువు చేయండి పార్టీ కష్ట కాలం లో కూడా కెసిఆర్ ను వదలలేదు పార్టీ జెండాను వధులలేదు తండ్రి వయస్సు ఉన్న మంత్రుల ను, %MLA% ల ను ఇంటికి పిలి పించుకొని మాట్లాడుడు తున్నా వు నీదారికి రాణి మాలాంటి 4గురు.. 5గురు మంది నాలాంటి వాళ్లపై విషం చీమ్ముతున్నావ్.నీళ్ల నిరంజన్ రెడ్డి నేను కావాలని పిలిపించు కోలేదు, నీవే లిక్కర్ రాణి అని పిలిపించు కో నేను లక్ష 20 వేల ఎకరాలకు నీళ్లు తెచ్చిన పూర్తిగా అవగాహన చేసుకో నీకు హైదరాబాద్ లో విలేలాస వంతమైన ఇన్లు ఉండగా గండిపేట లో విలాసవంతమైన ఫామౌస్ లు నీకు ఎక్కడివి యెట్లకెళ్లి వచ్చినవి నాకు ఎక్కడ ఫేమహౌజ్
లు లేవు నాకు సొంత వూరిలో ఉన్నది ఒక్కటే వ్యవసాయ క్షేత్రంKCR కూతురువు గనుకనే ఇంత మాట్లాడిన నీకు గౌరవిస్తున్నాము ఆ గౌరవాన్ని కాపాడు కుంటలేవు నేను KCR మనిషిని ఆయన మాటను ఆయన ఆదేశాలనునేనెప్పుడూ తుచా తప్పకుండ పాటిస్తానుమేము కెసిర్ కు వణ్ణే తెస్తుంటే నీవు KCR ను మానసికంగా వేది స్తున్నావు...నీవు లిక్కర్ కేసు లో జైలు కు వరళ్ళినప్పుడు కెసిఆర్ అభమానులంతా దుఃఖసాగరం లో మునిగి పోయారు..

# రాతన గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డిఓ



**తుగ్గలి:ఉదయం న్యూస్:**

తుగ్గలి మండల పరిధిలోని గల రాతన గ్రామ సచివాలయాన్ని పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ బుధవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సచివాలయానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు.అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సేవలను అందించాలని ఆయన అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవి, వీఆర్వో నాగేంద్ర,రాతన గ్రామ సచివాలయ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

## రైతుల అభివృద్దే కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యం

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



రైతుల అభివృద్దే కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు.బుధవారం రోజున తుగ్గలి మండల పరిధిలోని గల మారెళ్ళ గ్రామంలో పత్తికొండ శాసనసభ్యులు కెఈ శ్యాం కుమార్ ఆదేశాల మేరకు మారెళ్ళ గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్నివ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆర్ తిరుపాల్ నాయుడు పాల్గొని రైతుల ఇంటింటికి తిరిగి ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి అన్నదాత సుఖీభవ,అదేవిధంగా పంటలు ఏ విధంగా పండించాలి పంటలు పండించడానికి ఖర్చు తగ్గించడానికి రైతాంగం ఎలాంటి ఇబ్బందులు పడకుండా రైతాంగం ఎలాంటి ఇబ్బందులు పడకుండా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి విధివిధానాలను పంటలు మార్పిడి గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎడవల్లి తిమ్మప్ప,అగ్రికల్చర్ ఎంపీఈఓ అనిల్ నాయుడు,మారెళ్ళ గ్రామం కమిటీ అధ్యక్షులు మొర్రి బలరాముడు, మాజీ ఎంపీటీసీ వెంకట రాముడు, దేవరి%శీ%టీ వెంకటరాముడు,సున్నపు సూరి,గ్రామ రైతు సోదరులు,మారెళ్ళ గ్రామ కమిటీ గ్రామ నాయకులు,మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## "ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన" ఇన్సూరెన్స్ చెక్కు ను పంపిణి చేసిన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆత్మకూర్ చీఫ్ మేనేజర్ అప్పాజీ గారు

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన టి. శ్రీనివాసులు అనారోగ్యంతో చనిపోవడం జరిగింది.ఆయనకు పి యం జె జె బి వై ఇన్స్యూరెన్స్ 436/- ప్రీమియం కట్టినందువలన ఆయనకు నామిని అయిన ఆయన భార్య టి. కళ్యాణి కి 2 లక్షల ఇన్స్యూరెన్స్ చెక్కు ను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ అప్పాజీ సార్ ఇవ్వడం జరిగింది. ఈ అమౌంట్ ను వారు కుటుంబ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని చెప్పడం జరిగింది. అసిస్టెంట్ మేనేజర్ శ్రీహరి సార్ మాట్లాడుతూ అర్హత గల వారు అందరూ పి యం జె జె బి వై, పి యం యస్ బి వై ఇన్స్యూరెన్స్ చేయించు కోవాలి అని తెలియజేయడం జరిగింది. కళ్యాణి ఈ ఇన్స్యూరెన్స్ అమౌంట్ తో ఏదైనా వ్యాపారం చేసుకుంటూ నా కుటుంబ అభివృద్ధి కి,నా కూతురు చదువు కు ఉపయోగించుకుంటానని,ఇన్స్యూరెన్స్ అమౌంట్ తెప్పించిన బ్యాంక్ మేనేజర్ అప్పాజీ సార్ గారికి ఆమె కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.అలాగే మా గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత మీటింగ్ ఏర్పాటు చేసి ఈ భీమా అమౌంట్ గురించి మాకు తెలియజేసి, ఆర్థిక సహాయం పొందడానికి సహకరించిన ఎస్.ఎస్.టి,సి ఎఫ్ ఎల్ ప్రాజెక్టు డైరెక్టర్ వి.ఆంజనేయులు సార్ గారికి,ప్రాజెక్టు మేనేజర్ వి.అశోక్ కుమార్ సార్ గారికి కౌన్సిలర్లు ఓ. శంకరయ్య, బి.విజయరాజు కు కృతజ్ఞతలు తెలిపారు.

## విశ్వనాథ్ ( బోల్ట్ ) హ్యాండ్ బాల్ పోటీలలో ప్రతిభ

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ కు చెందిన డీ. ఎస్. ఎన్. విశ్వనాథ్ రాష్ట్రస్థాయి అండర్ 19 స్కూల్ గేమ్స్ హ్యాండ్ బాల్ పోటీలలో చిత్తూరు జిల్లాకు ప్రాతినిధ్యం వహించి చిత్తూరు జిల్లాను విజయపథంలో నడిపించి రెండవ స్థానాన్ని ( సిల్వర్ మెడల్ ) సాధించడం లో తన వంతు కృషి చేసిన విశ్వనాథ్ ను ఆర్ ఆర్ అకాడమీ నిర్వాహకులు శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు . ఎస్ వి ఎన్ హరి ప్రసాద్ రెడ్డి గారు అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో ఇంకా మెరుగైన ప్రదర్శన చేసి ఉన్నత స్థానానికి చేరుకునే విధంగా సాధన చేయాలన్నారు

కోచ్ సుబ్బరాయుడు ఆళ్లగడ్డలో క్రీడల శిక్షణలో అలుపెరుగని బాటసారిగా తన ప్రయాణాన్ని సాగిస్తూ ఎంతోమంది క్రీడాకారులను ఉన్నత శిఖరాలను సాధించే విధంగా మెరుగైన శిక్షణను అందిస్తున్నారు అని ఈ అవకాశాన్ని ఆళ్లగడ్డ పట్టణంలోని తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు తెలిపారు

## కొలిమిగుండ్లలో చెత్త కోసం నూతనంగా ట్రాక్టర్ ను ప్రారంభించిన మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి...

**కొలిమిగుండ్ల నవంబర్ 26:(ఉదయం న్యూస్):**



కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్ నందు నూతనంగా మంజూరు అయిన ట్రాక్టర్ ను మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి అధికారులతో కలిసి బుధవారం నాడు ఘనంగా ప్రారంభించారు. కొలిమిగుండ్ల గ్రామానికి స్వచ్ఛభారత్ మిషన్ వారు ట్రాక్టర్ ను గ్రామపంచాయతీ వారికి నూతనంగా మంజూరు చేసినందున గ్రామంలో పారిశుద్ధ్య పనులకు శ్రీకారం చుట్టారు. కొలిమిగుండ్ల గ్రామ ప్రజలు తమ ఇళ్ళ ముందు ఉన్న చెత్తాచెదారాన్ని ట్రాక్టర్లో వేసి సహకరించాలని ఎంపీడీవో దస్తగిరి బాబు గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, ఎంపీడీవో దస్తగిరి బాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్, గ్రామ సర్పంచ్ శివరాముడు, ఇటిక్యాల బాలిరెడ్డి, ఇటిక్యాల శివారెడ్డి, ఇటిక్యాల తోట పరమేశ్వర్ రెడ్డి, గూలి నాగేశ్వర్రెడ్డి, లోకేపల్లి మధు ప్రసాద్ రెడ్డి, మందా విజయ్, కమ్మవారిపల్లి మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు, కత్తి రామదాసు, వేణు యాదవ్, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి మెట్ట దగ్గర విరిగిపడ్డ చెట్టు.

### రాకపోకలకు అంతరాయం.

**ఉదయం న్యూస్ రుద్రవరం.**



మండలంలోని రెడ్డిపల్లి మెట్ట దగ్గర చెట్టు విరిగిపడడంతో రాకపోగాలకు అంతరాయం ఏర్పడింది. ఆళ్లగడ్డ, రుద్రవరం ప్రధాన రహదారిలో చెట్టు విరిగిపడడంతో ఈ దారి లో అహెూబిలం, మహానంది, చాగలమర్రి, ఆళ్లగడ్డ, మండలాలకు వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందికరంగా మారింది. విరిగిపడిన చెట్టును వెంటనే తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## పాములపాడులో ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈ దేశ పౌరులుగా ప్రతిజ్ఞ చేస్తున్నాంభారత రాజ్యాంగాన్ని తొలిచేలా నేడు గ్రంథం చుట్టూ మత చెదపురుగులు చేరాయిరాజ్యాంగాన్ని తినేసి సొంత రాజ్యాంగం అమలు చేయాలని కుట్రలు పన్నుతున్నాయిభారత రాజ్యాంగం కేవలం పుస్తకం కాదు.. ప్రతి పౌరుడికి దక్కిన వాగ్దానంరాజ్యాంగాన్ని మార్చే ఎలాంటి కుయుక్తులను అనుమతించేది లేదు:-ప్రజాసంఘాల నాయకులుపాములపాడు మండల కేంద్రమైన పాములపాడులో, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో 76వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు-నల్లమల.అబ్రహం, సామాజిక రాయలసీమ రాష్ట్ర సాధన సమితి అధ్యక్షుడు-డాక్టర్ డి.నాగన్న, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు కలబండి.నాగరాజు, ఎమ్మార్పీఎస్ %ఢ% ఎంఎస్పి జిల్లా నాయకుడు కోట.ప్రభాకర్, బీసీ ఐక్య సంఘం అధ్యక్షుడు గట్టు. శంకర్ గౌడ్, మండల కో-ఆప్టెడ్ మెంబర్-సయ్యద్.ముర్తుజాఅలీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు-సయ్యద్.షేక్షాఅలి, వైఎస్ఆర్సిపి మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు-సయ్యద్ బాష, మాల మహానాడు నాయకుడు కే.బాలస్వామి, జాతీయ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి-డాక్టర్ బత్తుల.సంజీవరాయుడు, తదితర ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరాని తనం, కుల వ్యవస్థను రూపుమాపిన మహనీయుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అన్నారు.

దేశ పౌరులందరికీ పేరుపేరునా భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.

కోట్లాది భారతీయుల ఆశయాలను, వారి హక్కులను, స్వేచ్ఛను, గౌరవాన్ని, న్యాయాన్ని కాపాడేది మన భారత రాజ్యాంగం అని అన్నారుపేదలైనా, ధనికులకైనా, ఏ కులమైన, ఏ మతమైనా అందరు కూడా రాజ్యాంగం దగ్గర సమానమే అని అన్నారు.రాజ్యాంగం కేవలం పుస్తకం కాదు ప్రతి పౌరుడికి దక్కిన అరుదైన గొప్ప వాగ్దానం అని అన్నారు.దేశ ప్రజలకు దశ-దిశ కల్పించిన పవిత్ర గ్రంథాన్ని తొలిచేలా చుట్టూ నేడు మతతత్వ బిజెపి పార్టీలు, దానికి మద్దతు ఇచ్చే పార్టీలు చెద పురుగులుగా చేరాయనీ ఆవేదన వ్యక్తం చేశారు.

వీరందరూ కూడా భారత రాజ్యాంగాన్ని తినేసి, చరిత్రను రూపు మాపాలని చూస్తున్నాయన్నారు. సొంత రాజ్యాంగాన్ని లిఖించాలని కుట్రలు చేస్తున్నాయన్నారు.

ప్రజల హక్కులను హరించి మత ఛాందసవాదాన్ని రెచ్చగొట్టాలని పన్నాగాలు పన్నుతున్నాయన్నారు.

రాజ్యాంగం సురక్షితంగా ఉన్నంతకాలం ప్రజల హక్కులు సురక్షితం ఉంటాయన్నారు.భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈ దేశ పౌరులుగా ప్రతిజ్ఞ చేస్తున్నాం మని రాజ్యాంగంపై జరిగే దాడిని ఎదుర్కోవడం, రక్షించడంలో మొదటి స్థానంలో నిలబడటం నా కర్తవ్యం అని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.రాజ్యాంగాన్ని మార్చే ఎలాంటి కుయుక్తులను అనుమతించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకుడు జి.సాయికృష్ణ, ఎమ్మెస్పి మండల నాయకుడు జె.శ్రీనివాసులు, వైయస్సార్సీపి మండల నాయకుడు మురహరి. రాజన్న, బాలకచెర్ల ఉపసర్పంచ్-నరసింహులు గౌడ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొల్లెద్దుల. మోహన్, కొత్తపల్లి నాయకుడు తిరుపాటి బలరాముడు,టిడిపి నాయకుడు సుంకన్న, శివుని పార్టీ నాయకులు బాలయ్య, ఏసన్న, వికలాంగుల సంఘం అధ్యక్షుడు శీలం.శ్రీనివాస్, సేవా భారతి యూత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు- ఎస్. షర్ఫుద్దీన్ అలి, మాల మహానాడు మండల నాయకుడు- ఎస్.యేసన్న, తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

## కోటి సంతకాల సేకరణ

**ఆత్మకూరు పట్టణంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పట్టణ వాలంటరీవింగ్ అధ్యక్షులు హేమంత్ సాయి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ**

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



మాజీ శాసనసభ్యులు శ్రీ శిల్పా చక్రపాణి రెడ్డి గారి ఆదేశాల మేరకు కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం పేదలకు ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో, అలాగే పేద విద్యార్థులకు ఉచిత వైద్యవిద్య అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు ప్రారంభించిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరించే ప్రయత్నాలను వైయస్ఆర్ సీపీ బలంగా వ్యతిరేకిస్తోంది.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి పిలుపుతో, ప్రజల ఆరోగ్యం%-%విద్యను కాపాడే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మాజీ శాసనసభ్యులు శ్రీ శిల్పా చక్రపాణి రెడ్డి గారు పిలుపునిచ్చారు...

## రుద్రవరం ఆదర్శ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా వేడుకలు.

**ఉదయం న్యూస్ రుద్రవరం.**



నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవంను ఆదర్శ పాఠశాల %ఢ% కళాశాల రుద్రవరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ శిల్పి డా. బాబాసాహెబ్ డా. బీ.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు అధ్యక్షతన అందరూ కలిసి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాపయ్య , లక్ష్మీ వెంకటరమణ గౌతమిని సోషల్ టీచర్ అందరూ, మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొని, విద్యార్థులకు రాజ్యాంగ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రసంగాలు, క్విజ్ పోటీలు, పోస్టర్ ప్రదర్శనలు నిర్వహించారు.ప్రిన్సిపాల్ శ్ఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ: "డా. బీ.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు, స్వేచ్ఛలు, అవకాశాలు కల్పించే బలమైన పునాది. విద్యార్థులు రాజ్యాంగ విలువలను తమ జీవితాలలో ఆచరించి దేశాభివృద్ధికి కృషి చేయాలి" అని తెలిపారు.

అలాగే విద్యార్థులు మాక్ అసెంబ్లీ రూపంలో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించడం, చర్చించడం ద్వారా కార్యక్రమాన్ని మరింత సందేశాత్మకంగా మార్చారు అని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

ఈ వేడుకల్లో ప్రదర్శనలో మెరుగైన ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ ,వైస్ ప్రిన్సిపాల్ రజిని, మరియు ఉపాధ్యాయ బృందం చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ




**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

వెంకటాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిరుపేద గ్రామీణ విద్యార్థినులు 20 మందికి కొత్త సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగినది.హైదరాబాద్ కు చెందిన డివైన్ వర్డ్ సోషల్ సర్వీస్ సొసైటీ సంస్థ నుండి గౌరవనీయులు రెవరెండ్ ఫాదర్ సురేష్ గారు 20 సైకిళ్లను ఉచితంగా వారి సంస్థ తరఫున పేద విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫాదర్ సురేష్ గారు మాట్లాడుతూ గ్రామీణ వెనుకబడిన విద్యార్థులకు ఈ సైకిల్ లను అందజేయడం వల్ల వారి విద్యాభివృద్ధికి తోడ్పడుతుందని తెలియజేశారు.గ్రామ సర్పంచ్ శ్రీమతి మహానంది గంగాదేవి గారు మాట్లాడుతూ పాఠశాలకు దాతలు అందజేసిన సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి %ూ%.లలిత కుమారి గారు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన మరియు గిరిజన ప్రాంత విద్యార్థినులకు సైకిళ్లను అందజేయడం వల్ల పాఠశాలలో డ్రాప్ అవుట్ శాతం తగ్గుతుందని బాలికల విద్య అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ కో అప్టేట్ మెంబర్ మరియు స్థలదాత ఆయన శ్రీ మహానంది రాజేంద్రనాథ్ రెడ్డి గారు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీ ఏర్వ రమణారెడ్డి గారు, కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు వెంకటరమణ, గాలిబ్, పుష్పలత, దాస్, స్నేహలత, వలి భాష, శోభన్ బాబు నాయక్, మంజువాణి, పద్మావతి, కృష్ణుడు, సుధాకర్, ఫరీదా భాను, ఉషారాణి, సరళ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నందికుంటలో రైతన్న మీకోసం కార్యక్రమం

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



కొత్తపల్లి : కొత్తపల్లి మండలం నందికుంట గ్రామంలో మండల వ్యవసాయ అధికారి గారి ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా నీటి వసతి గల రైతులు బిందు సేద్యం నీ వినుయోగించుకోవాలి90% సబ్సిడీతో బిందు సేద్యం అందుబాటులో ఉందని రైతులకు తెలియజేశారు.భూమి ఆరోగ్యంగా, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు ముందు అడుగు వేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం,మండలం పరిషత్ అభివృద్ధి అధికారి మేరీ , సెరికల్చర్ అధికారి మూర్తి, TDP మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్,నరపు రెడ్డి, TDP నాయకులు జహురుల్లా, VRSP వైస్ చైర్మన్ షమివుల్లా, క్లస్టర్ కో కన్వీనర్ అమర్నాథ్ యాదవ్,గ్రామ RSK సిబ్బంది శేషు, గ్రామ VRO, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## అనకాపల్లి ఎంపీ రమేష్ కు మాతృవియోగం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా ఎర్రగుంట్ల మండలం పొట్లదుర్తి గ్రామానికి చెందిన అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ తల్లి బుధవారం ఉదయం మృతి చెందారు మృతదేహానికి పొట్లదుర్తిలో పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్. డి.విజయ జ్యోతి జమ్మలమడుగు నియోజకవర్గం ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఇర్ఫాన్ భాష , తదితరులు నివాళులర్పించారు అలాగే కడప జిల్లాకు చెందిన పలువురు కూటమి నాయకులు ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు పార్లమెంట్ సభ్యులు రమేష్ ను పరామర్శించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# స్వచ్ఛ ఆంధ్ర ఆశయాలకు తూట్లు పొడుస్తున్న మున్సిపల్ కమిషనర్.

**పారిశుధ్యేతర పనులు చేస్తున్న కార్మికులను పారిశుద్ధ్య పనులకు కేటాయించాలని లేఖల ద్వారా ఫిర్యాదు.**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ ఏ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)పట్టణ కమిటీ ఆధ్వర్యంలోబుధవారం పారిశుద్ధ్య విభాగంలో వేతనాలు పొందుతూ పారిశుద్యేతర పనులు చేస్తున్న కార్మికులను పారిశుద్ధ్య పనులకు కేటాయించుటకు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులు, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులకు లేఖల ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి కె. నాగేంద్రబాబు మాట్లాడుతూ బద్వేలు పురపాలక సంఘంగా ఏర్పడి దాదాపు 19 సంవత్సరములు అవుతున్నదని, పురపాలక సంఘ పరిధిలో దాదాపు లక్షకు పైబడి జనాభా నివసిస్తున్నారని, సదరు పురపాలక సంఘంలో పారిశుద్ధ్య పనులు నిర్వహణకు గాను ప్రస్తుతం రెగ్యులర్ కార్మికులు 09 మంది, అవుట్సోర్సింగ్ ఆప్కాస్ కార్మికులు 75 మందికి గాను ముగ్గురు మరణించగా, ఒకరు పదవి విరమణ పొందగా ప్రస్తుతం 71 మంది, కోవిడ్ -19 అదనపు కార్మికులు 22 మంది, ప్రత్యేక పారిశుద్ధ్య పనుల నిర్వహణకై అదనపు కార్మికులు 25మంది మొత్తం 127 మంది పారిశుద్ధ్య విభాగంలో వేతనాలు పొందుతున్నారని, 22 మంది వార్డు పారిశుధ్య మరియు పర్యావరణ కార్యదర్శులు మరియు ఒక రెగ్యులర్ పారిశుద్ధ్య మేస్త్రి నిరంతరం పారిశుద్ధ్య పనులపై పర్యవేక్షణ చేస్తున్నప్పటికీ వారు సరిపోరన్నట్టు నలుగురు ఆప్కాస్ పారిశుద్ధ్య విభాగ కార్మికుల్ని మేస్త్రీలుగా నియమించి మాపై పర్యవేక్షణ చేయిస్తున్నారని,ఒక కార్మికుని ఆర్డిఓ కార్యాలయంలో స్వీపర్ గా నియమించారని,ఇద్దరినీ నైట్ వాచ్మెన్ లుగా,కోర్టు, మున్సిపల్ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు వ్యక్తిగత మరియు ఇండ్లలో పనులు చేయించుకోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి కమిషనర్ తూట్లు పొడుస్తున్నారని, పెరుగుతున్న పట్టణ విస్తీర్ణం, జనాభాకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించుటకు గాను ప్రస్తుతం పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పైన అదనపు పని భారం పడుతూ నిరంతరం తీవ్ర అనారోగ్యాలకు గురవుతూ ఇబ్బందులను ఎదుర్కొనుచున్నామని, ప్రభుత్వ కార్యక్రమాలు,ప్రజా ప్రతినిధుల పర్యటనలు,పండుగలు, ఉత్సవాలు, జాతరలు,పకృతి వైపరీత్యాలు, వరదలు, సీజనల్ వ్యాధులు సంభవించినప్పుడు పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పైన మున్సిపల్ అధికారులు, వార్డు పారిశుద్ధ్య మరియు పర్యావరణ కార్యదర్శులు తీవ్ర ఒత్తిడికి గురి చేస్తూ సమయపాలన లేకుండా పనులు చేయాలని తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్న నేపథ్యంలో పారిశుధ్యేతర పనులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య విభాగపు కార్మికులందరినీ పారిశుద్ధ్య పనులకే కేటాయించాలని లేఖల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఇ. ఓబులేష్, పట్టణ కో కన్వీనర్ పి.సి. కొండయ్య, పట్టణ కమిటీ సభ్యులు పి.చాంద్ బాషా, యూనియన్ పట్టణ అధ్యక్షులు యన్. సత్యరాజు, కార్యనిర్వాహక అధ్యక్షులు డి.హరి, కమిటీ సభ్యులు చంద్రశేఖర్, కిరణ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం బుధవారం కరీంనగర్ కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ కమీషనర్‌కు స్వాగతం పలికారు. కమీషనర్ సాయుధ దళ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

కమీషనర్ గౌష్ ఆలం పోలీస్ స్టేషన్ సిబ్బంది పరేడ్‌ను, పరిసరాలను పరిశీలించారు. సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలోని స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు.

తెలంగాణ రాష్ట్ర పోలీసులు వినియోగించే సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఈ-సమన్ల జారీ, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక, ఆర్థికేతర నేరాలు, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ వార్న్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, వాటిని రోజువారీ విధుల్లో విరివిగా వినియోగించాలని ఆదేశించారు. ఎఫ్.ఐ.ఆర్ ఇండెక్స్‌ను పరిశీలించి, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకొని, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. కరీంనగర్ కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని వార్డులు, గ్రామాలను సెక్టార్లుగా, సబ్-సెక్టార్లుగా విభజించి, వాటికి గ్రామ పోలీస్ అధికారులను కేటాయించాలని ఆదేశించారు.నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పోలీస్ స్టేషన్‌లో అన్ని రకాల విధులను నేర్చుకోవాలని, రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు.

రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు.

ఈ తనిఖీలో రికార్డుల మెయింటనెన్స్ , పోలీస్ స్టేషన్ పర్యవేక్షణ బాగుందని ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ మరియు అతని సిబ్బందిని పోలీస్ కమిషనేర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ ఎస్సైలు సాంబమూర్తి,చీనా నాయక్ , సంజీవ్ తో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం మన మంచి ప్రభుత్వం-మన మంచి ప్రభుత్వం


**కొత్తపల్లి:**



రైతన్న!మీకోసం.. మన మంచి ప్రభుత్వం కార్యక్రమం కొక్కెరంచ గ్రామంలో మండల క్లస్టర్ ఇంచార్జి ఏ నారపురెడ్డి గారి ఆధ్వర్యంలో కార్యక్రమం, జరిగింది. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని రైతును రారాజుగా చేయటమే కూటమి ప్రభుత్వ లక్ష్యము అని మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ బూతు ఇంచార్జి నారపరెడ్డి, మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, సొసైటీ చైర్మన్ నాగేశ్వరరావు అన్నారు.పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తహశీల్దార్ ఉమారాణి,మండలఅభివృద్ధిఅధికారి మేరీ, మండల వ్యవసాయ అధికారి మునిరునిస్సా బేగం తెలిపారు. ఈకార్యక్రమంలో బూత్ ఇంచార్జిలు లక్ష్మన్న గౌడ్ చిన్నస్వాములు రమణారెడ్డి షరీఫ్ బాషా రామచంద్ర గౌడ్ నాగ శేషన్న రవీంద్ర గౌడ్ అచ్చన్న ధనుంజయుడు మద్దిలేటి, రమణ గౌడ్ అగ్రికల్చర్ నాయక్ పాల్గొనడం జరిగింది

# నివాస ప్రాంతాల్లో మద్యం దుకాణాలు: ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు

**హైదరాబాద్ ప్రతినిధి ఉదయం న్యూస్**



నివాస ప్రాంతాల్లో మద్యం దుకాణాలు ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు తెలంగాణలో నివాస ప్రాంతాల్లో మద్యం దుకాణాలకు అనుమతులు ఇవ్వడంపై హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం నాగారంలోని సత్యనారాయణ కాలనీలో మద్యం దుకాణం ఏర్పాటుకు అనుమతుల మంజూరుపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఆ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బీ విజయ్ సేన్ రెడ్డి ఈ ఆదేశాలు జారీ చేశారు తదుపరి విచారణను డిసెంబర్ 23కు వాయిదా వేశారు.

# కార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలి.

**కార్పొరేట్ల కోసమే కార్మిక చట్టాల సవరణ...**

**కనీస వేతనాలు అమలు చేయాలి,రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి.**

**ఉదయం న్యూస్ :దేవనకొండ నవంబర్ 26**




దేశంలో కార్పొరేటు శక్తుల అనుకూల ప్రభుత్వము నడుస్తుందని, కార్మికుల హక్కులను కలరాసి బడా పారిశ్రామికవేత్తలకు శ్రమ శక్తిని దోచిపెట్టె ప్రయత్నాలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని దాని పర్యావసనామే గతంలో ఉన్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ ల రూపంలో తీసుకురావడం జరిగిందని, దీనిని కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులు ఐక్యంగా తిప్పి కొట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి. వీరశేఖర్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎం. నరసరావు లు డిమాండ్ చేశారు. బుధవారం ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ల రద్దు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, అందరికీ ఉపాధి, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు దేవనకొండ మండల కేంద్రంలో రైతు సంఘం మండల కార్యదర్శి సూరి అధ్యక్షతన తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు స్థానిక అయ్యప్ప స్వామి గుడి దగ్గర నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ప్రజాసంఘాల కార్యకర్తలు నినాదాలు ఇస్తూ తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు అనుకూలంగా, కార్మిక హక్కులను కాలరాసే విధంగా ఉన్న లేబర్ కోడ్లను రద్దు చేయాలని, బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి నూతన శ్రమ శక్తి విధానాన్ని వెనక్కి తీసుకోవాలని, 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పరాదని, రైతాంగ ఉద్యమ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు క్షమాపణ చెప్పి రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధరల చట్టం అమలు చేస్తామని, ఉద్యమంలో మరణించినటువంటి వందలాది మంది రైతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లిస్తామన్న హామీలు కేంద్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు, ప్రపంచ కార్పొరేట్ శక్తుల లాభాల కొరకు బ్రిటిష్ కాలం నుండి భారతదేశ కార్మిక వర్గం త్యాగాలు చేసి సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడిదారులకు అనుకూలమైనటువంటి నాలుగు లేబర్ కోడ్ లను నవంబర్ 21 వ తేదీ నుండి అమలు చేయాలని గేజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం చాలా దుర్మార్గమైన విషయమని ఆరోపించారు. ఇది భారతదేశ చరిత్రలో చీకటి రోజుగా నిలిచిపోతుందని విమర్శించారు. తక్షణమే లేబర్ కోడులను వెనక్కి తీసుకొని, 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఢిల్లీ సరిహద్దుల్లో ఒకటిన్నర సంవత్సరం పాటు జరిగినటువంటి రైతాంగ ఉద్యమంలో వందల మంది ప్రాణ త్యాగాలు చేసి నా సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ రైతాంగానికి క్షమాపణ చెప్పి ఈ దేశంలో ఉన్నటువంటి రైతాంగానికి స్వామినాథన్ సిఫారసులు అమలు అమలు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కండప్ప, కృష్ణ, రాజశేఖర్, హరిచంద్ర, బాలాజీ, వీరాంజి, శంకర్, నాగేష్, లక్ష్మణస్వామి లక్ష్మణస్వామి, రామంజి, పెద్దరాయుడు ,మహేంద్ర, నాగేంద్ర, అనిల్, లాలు, చిన్న రాయుడు, మహమ్మద్, మధు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ అంబెడ్కర్ రాజ్యాంగ ధర్మకర్త

**కౌతాళం ఉదయం న్యూస్:**



పంచాయతీ కార్యాలయం నందు బుధవారం సర్పంచ్ పాల్ దినకర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. వారు మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన పవిత్ర గ్రంథం మన రాజ్యాంగం.. ఈ గొప్ప రాజ్యాంగం ఆమోదం పొంది నేటికీ 76 సం అని అన్నారు. దినోత్సవ వేడుకలు నేపథ్యంలో డా.బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి అందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం నందు పంచాయతీ కార్యదర్శి జి. ప్రకాశం మరియు జూనియర్ అసిస్టెంట్ నవీన్ కుమార్ మరియు విద్యుత్ సిబ్బంది గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మూతబడిన టేకురుపేట ఎస్ ఈ బాయ్స్ ప్రభుత్వ వసతి గృహాన్ని కొనసాగించాలి. ఏ ఐఎస్ ఈ

**జిల్లా వ్యాప్తంగా ముసివేసిన వసతిగృహాలుతెరవాలి జిల్లా కన్వీనర్ బండి అనిల్ కుమార్**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ నియోజకవర్గంలో ఉన్నటువంటి టేకూరుపేట ఎస్సీ బాయ్స్ హాస్టల్ ను అక్కడ ఉన్నటువంటి వార్డెన్ అసమర్థత వల్ల స్ట్రెంతు లేరనే నెపంతో హాస్టల్ మూసి వేయడం జరిగింది .అయితే ప్రభుత్వ బిల్డింగ్ అయినటువంటి ఎస్సీ బాయ్స్ హాస్టల్ లో అక్కడ ఉన్న విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండే విధంగా దాన్ని మళ్ళీ కొనసాగించాలని చెప్పి ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ కడప జిల్లా కన్వీనర్ గా మేము అడుగుతా ఉన్నాం. అయితే ఈ సందర్భంగా కడప జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ డిడి సరస్వతిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆ సమస్యను డిడి వివరించగా సరస్వతి వెంటనే స్పందించి నేను ముందే అధికారులకు, ఉన్నత అధికారులకు తెలపడం జరిగింది. అయితే అక్కడ పై అధికారుల నుంచి మేము కూడా ఆర్డర్ కోసం వెయిట్ చేస్తా ఉన్నాం. పై అధికారులు స్పందించి ఉత్తర్వులు జారీ చేస్తే ఆ హాస్టల్ ను పునరుద్ధరిస్తామని చెప్పి తెలపడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎ జిల్లా నాయకులు పి. ప్రసాదు వినయ్ మరియు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంఘాల ఆధ్వర్యాన బద్వేలు లో భారత రాజ్యాంగ దినోత్సవం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు పట్టణం లో భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 76 వ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం ప్రజాసంఘాల ఆధ్వర్యాన విగ్రహానికి పూలమాల వేసిన జోహారులర్పించారు.ఈ సందర్భంగా సీనియర్ దళిత నాయకులు ఒ.యస్.వి ప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలుజరిగి 76 సంవత్సరాలు పూర్తికావస్తున్నా నేటికీ ప్రజలందరికీ మానవహక్కులు అమలు జరుగడంలేదు, పేద బడుగు బలహీన వర్గాలపై ఆధిపత్య వర్గాల దౌర్జన్యాలు ఎక్కువయ్యాయి, రాజ్యాంగం లోని మానవహక్కుల ఉల్లంఘన జరుగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.మహనీయుల ఆశయాల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బద్వేలు గురుమూర్తి మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం యధాతధంగా అమలు జరిగితేనే దేశ అభివృద్ధి జరుగుతుందని, రాజ్యాంగ బద్దంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలన చేయాలని, దేశంలో పెద్దఎత్తున మానవహక్కుల ఉల్లంఘన జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నాయకులు పిచ్చయ్య, కె.వి.పి.యస్ జకరయ్య,నాగిపోగు నారాయణ తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఒ.సి సంఘ నాయకులు పాలేటి శ్రీనివాసులు రెడ్డి,ఆవాజ్ కమిటీ అధ్యక్షులు యస్.ఎ సత్తార్,సి.పి.ఐ బాలు, మాలమహానాడు నాయకులు మీసాల రవి,దళిత వేదిక నాయకులు ఓబయ్య,కేశవయ్య, యం.ఆర్.పి.యస్ యన్.ప్రసాద్, శౌరమ్మ, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు:



**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**

భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా. నవంబర్ 26 భారత రాజ్యంగ దినోత్సవం,ని పురస్కరించుకొని జెడ్ పి హెచ్ ఎస్ కోహెడ విద్యార్థిని విద్యార్థులు. నాడు రాజ్యాంగాన్ని ఆమోదించే సందర్భంగా రాజ్యాంగ సభలో జరిగిన చర్చను కళ్ళకు కట్టినట్టుగ ప్రదర్శించారు.ఈ ప్రదర్శనకు విద్యార్థులను సంసిద్ధులను చేసి అద్భుత ప్రదర్శన దిశగ వెన్నంటి నడిపిన సోషల్ ఉపాధ్యాయు లైన కె. ఓదెలు, జి. సద్గుణా చారిలను, పాఠశాల ప్రధానోపాధ్యాయు లు మహమ్మద్ మహెమూద్ అభినందించారు. రాజ్యాంగ నిర్మాణంలో మహనీయుల కృషిని విద్యార్థుల చేత ప్రదర్శింప చేసిన సోషల్ ఉపాధ్యాయుల కృషిని తోటి ఉపాధ్యాయులు, పలువురు తల్లిదండ్రులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు తల్లిదండ్రులు పాల్గోన్నారు.

# బ్రిలియంట్ పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుక

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



చాగలమర్రి మండలం, అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ రూపకర్త మరియు రాజ్యాంగాన్ని రచించినటువంటి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ గారి చిత్ర పటాలకు పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీనివాసులు గారు మాట్లాడుతూ, 1949 నవంబర్ 26 న మన రాజ్యాంగ నిర్మాణ సభ, మన రాజ్యాంగాన్ని అధికారికంగా అంగీకరించింది. అందుకే మనం ఈ రోజును "సంవిధాన్ దివస్" లేదా "భారత రాజ్యాంగ దినోత్సవం" గా జరుపుకుంటున్నామని విద్యార్థులకు తెలియజేశారు. ఈ రాజ్యాంగం మనందరికీ స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం ఇచ్చింది కావున మనం అందరం కలిసి భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, దేశాన్ని ప్రేమిస్తూ, దేశ అభివృద్ధిని, అందరినీ సమానంగా చూడాలని, సామరస్యంగా జీవించాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారికి, మహాత్మా గాంధీ గారికి, నెహ్రూ గారికి, పటేల్ గారికి, రాజేంద్ర ప్రసాద్ గారికి, రాజ్యాంగ నిర్మాతలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ భరత మాతకి జై ! జై హింద్! జై భారత్! అనే నినాదాలతో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ప్రతిజ్ఞ చేయడం జరిగింది.



# ప్రకృతి వ్యవసాయానికి స్ఫూర్తి బాల భాస్కర్ శర్మ

## ప్రభుత్వ ప్రోత్సాహంతో ముందడుగు

కర్నూలు, నవంబర్ 26:ఉదయ న్యూస్ ప్రతినిధి

ప్రభుత్వ ప్రోత్సాహంతో ప్రకృతి వ్యవసాయానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు అంబా ఫార్మ్స్ కు చెందిన యు.బాల భాస్కర్ శర్మ .. వృత్తి రీత్యా సాఫ్ట్వేర్ ఇంజినీర్.. అయినా వ్యవసాయం మీద మక్కువతో, తన భూమిలో ప్రకృతి వ్యవసాయం చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచారు కర్నూలు జిల్లా కల్లూరు మండలం నాయకల్లు గ్రామానికి చెందిన యు. బాల భాస్కర్ శర్మ..

బాల భాస్కర్ శర్మ తన 8.5 ఎకరాల పొలంలో ఎలాంటి రసాయనాలను వాడకుండా, పూర్తి స్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని చేస్తూ, మామిడి, జామ, సీతాఫలం, బొప్పాయి, అరటి, కొబ్బరి, సపోటా పండ్లతో పాటు అన్ని రకాల కూరగాయలు, ఆకుకూరలను పండిస్తున్నారు.. 75 సెంట్లలో పాలీ హౌస్ నిర్వహిస్తున్నారు..ఇందులో ఆకుకూరలు, కూరగాయలు పండిస్తున్నారు.. ఇందు కోసం రెండు నెలల క్రితం వీరికి ప్రభుత్వం నుండి రూ.8.5 లక్షల సబ్సిడీ కూడా లభించింది..ప్రకృతి ప్రేమికుడు, వ్యవసాయ శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్ స్ఫూర్తితో శర్మ ప్రకృతి వ్యవసాయానికి నాంది పలికారు. ప్రభుత్వ ప్రోత్సాహం కూడా ఇందుకు తోడ్పడడంతో విజయవంతంగా ప్రకృతి వ్యవసాయం అమలు చేస్తున్నారు.. ప్రతి సోమవారం కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహిస్తున్న సందర్భంగా ఎక్కువ మంది అధికారులు, ప్రజలు సందర్శిస్తున్నందున కలెక్టరేట్ లో శర్మ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పండ్లు, కాయ కూరలు, ఆకు కూరల తో ఒక స్టాల్ ను ఏర్పాటు చేయడం జరుగుతోంది..శర్మ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పండ్లను వైజాగ్, విజయవాడ, హైదరాబాద్ నగరాలకు కూడా ఎగుమతి చేస్తున్నారు. కర్నూలు నగరం లో కూడా అంబా ఫార్మ్స్ పేరుతో ఒక ఆర్గానిక్ స్టోర్ ను ఏర్పాటు చేసి అందులో గ్రాసరీస్, పండ్లు తదితరాలను విక్రయిస్తున్నారు. దాదాపు రూ. 45 లక్షల టర్నోవర్తో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాన్ని నిర్వహిస్తూ, పలువురికి స్ఫూర్తిని అందిస్తున్నారు శర్మ..
















### తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు

నేను వృత్తి రీత్యా ఐటీ కన్సల్టెంట్ ను.. సుభాష్ పాలేకర్ గారికి ఏకలవ్య శిష్యుడిని.. వారి స్ఫూర్తితో, ప్రభుత్వ ప్రోత్సాహంతో 8.50 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నాను. ఎలాంటి రసాయన ఎరువులు, పురుగుమందులు లేకుండా జీవామృతం, వేప నూనె, పంచగవ్య, దశపర్ణి కషాయం, అగ్ని అస్త్రం, పుల్లటి మజ్జిగ లాంటి పదార్థాలతో సేంద్రీయ వ్యవసాయం చేస్తున్నా.. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు కలిగినది ప్రకృతి వ్యవసాయం..75 సెంట్లలో పాలీ హౌస్ ఏర్పాటు చేశాను..ఇందులో ఆకుకూరలు, కూరగాయలు పండిస్తున్నా.. ఇందు కోసం రెండు నెలల క్రితం ప్రభుత్వం నుండి రూ.8.5 లక్షల సబ్సిడీ కూడా లభించింది..కర్నూలు కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం పండ్లు, ఆకు కూరలు, కూరగాయలు విక్రయించేలా అధికారులు ప్రోత్సహిస్తున్నారు..ప్రస్తుతం ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే ఉత్పత్తులపై ప్రజలు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు అని శర్మ తన అభిప్రాయాలను పంచుకున్నారు..

### జిల్లాలో ప్రకృతి వ్యవసాయం పెంపుకు చర్యలు తీసుకుంటున్నాం:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

జిల్లాలో ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం అధిక ప్రోత్సాహాన్ని ఇస్తోందని, అందువల్ల జిల్లాలో ప్రకృతి వ్యవసాయం పెంపుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.. ప్రకృతి వ్యవసాయం ద్వారా కలిగే లాభాలను వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారుల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో 132514 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం అమలు లక్ష్యం కాగా, ప్రస్తుతం 59546 ఎకరాల్లో 42675 మంది రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అమలు చేస్తున్నారన్నారు..నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రకృతి వ్యవసాయం అమలు సాగు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.





# రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

కర్నూలు.ఉదయ న్యూస్ ప్రతినిధి

కర్నూలు బి క్యాంపు, డిగ్రీ కాలేజ్ ఫర్ మెన్ నందు రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

కర్నూలు బి. క్యాంపు నందు గల డిగ్రీ కాలేజీ ఫర్ మెన్ వారు ఏర్పాటు చేసిన రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి గారు, హాజరయ్యారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవ ప్రత్యేకతను, వరకట్న నిరోధక చట్టాలు గురించి, ఉచిత న్యాయ సేవల గురించి విద్యార్థులకు వివరించారు.సీనియర్ న్యాయవాది వై. జయరాజు మాట్లడుతూ

రాజ్యాంగ గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని తెలిపారు. అనంతరం కాలేజీ నందు రాజ్యాంగ దినోత్సవం మరియు వరకట్న వ్యతిరేక దినోత్సవం పై నిర్వహించిన వ్యాసరచన పోటీల నందు గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు జడ్జి గారి చేతుల మీదగా అందించడం జరిగింది. ఈ సదస్సులో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ జె. హేమంత్ మరియు సత్యనారాయణ, లీగల్ సర్వీసెస్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు,న్యాయవాది రవికుమార్, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ త్రినాధ్ కుమార్, ఈగల్ టీమ్ సి. ఐ. సృజన్ కుమార్, మెంబర్ మాసూమ్ వలి, అధ్యాపకులు డాక్టర్ ఫక్రునిషా బేగం, డాక్టర్ వింధ్యవాసినీ దేవి, నాగరాజు విద్యార్థులు పాల్గొన్నారు



# తెలంగాణలో మొదలవుతున్న పంచాయితీ !

పంచాయితీ ఎన్నికలే లక్ష్యంగా అధికార పార్టీల పావులు కదుపుతోంది. రెండుమూడు రోజుల్లో నోటిఫికేషన్ వస్తుందని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కొడంగల్ సభలో స్వయంగా ప్రకటించారు. ఇప్పటికే ఇందిరమ్మ చీరల పంపిణీ మొదలయ్యింది. ఊరూవాడా ఈ జాతర సాగుతోంది. మంగళవారం నుంచి మహిళలకు వడ్డీరహిత రుణాల జాతర మొదలయ్యింది. నియోజకవర్గాల వారీగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ పనిలో పడ్డారు. ఇందిరమ్మ ఇళ్ల వ్యవహారం మరోవైపు సాగుతోంది. ఇదంతా కేవలం పంచాయితీ ఎన్నికల కోసమే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ క్రమంలో బిసి రిజర్వేషన్లు వెనక్కి పోయాయి. పార్టీపరంగా 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించారు. ఉరిమురిమి మంగళం మీద పడ్డట్లు రిజర్వేషన్లు అమలు కాకపోవ డానికి బిజెపి కారణమని తప్పించుకోజూస్తున్నారు. 42శాతం రిజర్వేషన్ల హామీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. దానిని ఎలా అమలు చేస్తారో కూడా తెలియకుండా నానా రకాల ఫీట్లు చేసి, చివరకు కోర్టుల్లో భంగపాటుకు గురయ్యారు. కేంద్రం ఆమోదించకపోవడం వల్లనే ఇలా జరిగిందని సాకులు చూపారు. నిజంగానే రిజర్వేషన్ల వ్యవహారం ఎలా ఉంటుందో తెలియంది కాదు. 50 శాతంనకు మించి రిజర్వేషన్లు అమలు చేయడం కుదరదు. దీనికి నిబంధనలు ఉన్నాయి. అవన్నీ పక్కన పెట్టి లాయర్లకు, కోర్టులకు డబ్బులు తగలేసి, చివరకు ఎన్నికలు ఆసల్యంగా జరపడానికి సిద్దం అయ్యారు. అదికూడా నిధులు రాకపోతే ఎలా అన్న మీమాంసలో ముందుకు వెళ్లడం తప్ప చిత్తశుద్దితో కాదు. పంచాయితీల పాలన ముగిసి దాదాపు రెండేళ్లు కావస్తోంది. ఈ క్రమంలో బిసి రిజర్వేషన్ల పేరిట నానా హంగామా చేసి, ఇప్పుడు మళ్లీ పాతపద్దతి లోనే పంచాయితీ ఎన్నికలకు సిద్దం అయ్యారు. మొత్తంగా ఇదంతా ఊహించినట్టే జరిగింది. 42 శాతం కోటా పేరిట ఊదరగొట్టి.. చివరికి పాత పద్ధతిలో 25 శాతానికి బీసీ కోటాను పరిమితం చేసి ఎన్నికలకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. ఇకపోతే బిసి కులగణన పేరుతోనూ నానా విధాలుగా వక్రీకరణలు జరిగాయి. అసలు సర్వే సంపూర్ణంగా సాగలేదు. 1948 చట్టం ప్రకారం జనాభా గణన చేపట్టే అధికారం కేంద్రానికి మాత్రమే ఉన్నది. ఎలాంటి జనగణన నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాలు లేవు. ఒకవేళ చేసినా ఆ గణాంకాలకు చట్టబద్ధత ఉండకపోవడమేగాక, అమలు చేసే అవకాశం కూడా లేదు. మరోవైపు, కేంద్ర ప్రభుత్వమే గణాంకాల సేకరణ చట్టం–2008 ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు డాటా సేకరణకు కొన్ని పరిమిత అధికారాలను బదలాయించింది. ఒకవేళ రాష్ట్రం నిర్వహించాలని భావించినా అందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. అంతేకాదు, సేకరించిన డాటా వెల్లడిపై కూడా అనేక ఆంక్షలను విధించింది. రాష్ట్ర ప్రభుత్వం పేరుకు ఇంటింటి సర్వే అని చెప్పి రాష్ట్రవ్యాప్తంగా జనాభాగణననే నిర్వహించి అందరినీ మభ్యపెట్టిందని విపక్షాలు ఇప్పటికే ఆరోపించాయి. కేంద్రం సర్వేకు అంగీకరించడంతో అదీ తమ ఘనతే అని చెప్పు కున్నారు. కేంద్రం మెడలు వంచామని బుకాయించారు. రాహుల్ నామ జపంతో సమస్యలు పక్కదారి పట్టిస్తున్నారు. మొత్తంగా ఇప్పుడు గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల రిజర్వేషన్ల ఖరారులో పూర్తి గందరగోళం నెలకొన్నది. సర్కారు జారీచేసిన మార్గదర్శ కాలకు విరుద్ధంగా జిల్లాల్లో ఎక్కడికక్కడ అధికారులు ఇష్టారీతిన రిజర్వేషన్లను ఖరారు చేసినట్టు ఆరోపణలు వస్తున్నాయి. తొలిదశలో నోటిఫికేషన్ జారీ చేసినప్పుడు ఎస్సీ, ఎస్టీలు ఒక్కరూ లేనిచోట కూడా ఆ వర్గాలకు స్థానాలను రిజర్వ్ చేయడం, పూర్తిగా ఎస్టీలే ఉన్నచోట ఇతర వర్గాలకు రిజర్వ్ చేయడం చూశాం. ఇప్పుడు కూడా అలాంటి విమర్శలే వస్తున్నాయి. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి 50 శాతానికి మించకుండా ఎస్టీ, ఎస్సీ, బీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల

జీవో–46ను విడుదల చేసింది. సర్పంచ్ స్థానాలకు ఆర్డీవోలు, వార్డు మెంబర్ల స్థానాలకు ఎంపీడీవోలు రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉన్నది. రిజర్వేషన్లను ఏప్రాతిపదికగా నిర్ణయించాలో సర్కారు మార్గదర్శ కాల్లో పేర్కొన్నది. జనాభా దామాషా ప్రకారం తొలుత ఎస్టీ, ఎస్సీ, బీసీ, తదుపరి మహిళా స్థానాలను ఖరారు చేయాల్సి ఉన్నది. ఆయా స్థానాలకు అనుగుణంగా గ్రామం, మండలం, జిల్లా, ఆపై రాష్ట్రం యూనిట్గా నిర్దేశిత కోటా ప్రకారం స్థానాలను రిజర్వ్ చేయాల్సి ఉంటుంది. సగం కంటే ఎక్కువ ఏ జనాభా ఉంటే ఆ వర్గానికి మొదటి ప్రాధాన్యంగా స్థానాలను రిజర్వ్ చేస్తూ వెళ్తుంటారు. ఇదీ ఆయా స్థానాల రిజర్వేషన్లకు అనుసరించే ప్రక్రియ. ఎప్పుడూ ఇదే పద్దతిని అవలంబిస్తున్నారు. షెడ్యూల్డ్ ఏరియాలోనూ ఎస్టీలకు మొత్తం స్థానాల్లో సగానికి తగ్గకుండా ఉండాలి. వందశాతం ఎస్టీ జనాభా ఉన్నచోట మొత్తంగా వారికే కేటాయించాల్సి ఉంటుంది.ఇదిలా ఉంటే వార్డు మెంబర్ స్థానాలకు ఇంటింటి సర్వే–2024 లెక్కలను, సర్పంచ్ స్థానాలకు 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకొని ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని, ఇంటింటి సర్వే–2024 లెక్కలను పరిగణనలోకి తీసుకుని బీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించడం చర్చనీయాంశంగా మారింది. దీంతో రిజర్వేషన్ల కేటాయింపు మొత్తంగా గందర గోళంగా మారిందని తెలుస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా సీట్లను అలాట్ చేశారనే విమర్శలొస్తున్నాయి. అనేకచోట్ల గందరగోళంగా జరిగిందంటూ ఆశావహులు ఇప్పటికే అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు. ఃజర్వేషన్లలో బీసీలకు తీరని అన్యాయం జరుగుతున్నదని బీసీ సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



జిల్లా న్యాయవ్యవస్థ%–%పోలీసు వ్యవస్థల సమన్వయంపై విపులమైన చర్చ .శాంతి%–%భద్రతల బలోపేతానికి సంయుక్త చర్యలపై దృష్టి నూతన ఎస్పీ మర్యాదపూర్వక భేటీ %–% జిల్లాలో న్యాయపాలన బలోపేతానికి సానుకూల సంకేతాలు.వనపర్తి జిల్లా పోలీసు అధికారి బాధ్యతలు స్వీకరించిన అనంతరం, శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్ బుధవారం జిల్లా ప్రథమ న్యాయస్థానంలో అధికారికంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి ఎం.ఆర్. సునిత ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసి శ్రేయోభిలాషల్ని తెలియజేశారు.జిల్లా శాంతి%–%భద్రతల పరిరక్షణ, నేర నివారణ చర్యలు, కోర్టు%–%పోలీసు విభాగాల పరస్పర సహకారం, ప్రజా సమస్యల పరిష్కారానికి సంయుక్తంగా తీసుకోవాల్సిన చర్యలపై ఇరువురు విపులంగా చర్చించారు.
జిల్లా శాంతి, న్యాయ వ్యవస్థ మరింత సమర్థవంతంగా ముందుకు సాగేందుకు న్యాయ%–%పోలీసు విభాగాల కోర్టు ఆదేశాల అమలులో ఖచ్చితత్వం, పరస్పర సమన్వయాన్ని బలోపేతం చేయాలని అభిప్రాయపడ్డారువనపర్తి జిల్లా అభ్యున్నతి, శాంతి%–%సమాధానాల పరిరక్షణ దిశగా న్యాయ మరియు పోలీసు వ్యవస్థల మధ్య సమన్వయం మరింత బలపడేందుకు పరస్పర నిబద్ధతను వ్యక్తం చేశారు.

## డిసెంబర్లో కొత్త ఆధార్ కార్డు: వ్యక్తిగత వివరాలన్నీ తొలగింపు:

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**




న్యూఢిల్లీ : భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ %UIDAI%, ఆధార్ కార్డును పూర్తిగా పునఃరూపకల్పన చేయడానికి సిద్ధమైంది. డిసెంబర్ నెలలో విడుదల కాబోయే ఈ కొత్త ఆధార్ కార్డు లో ఫోటో, %QR% కోడ్ మాత్రమే ఉంటాయి. ఇప్పటివరకు కార్డు మీద కనిపించే పేరు, ఆధార్ నంబర్, చిరునామా, పుట్టిన తేదీ వంటి ముద్రిత వ్యక్తిగత వివరాలను పూర్తిగా తొలగించనున్నారు. ఈ కొత్త కార్డులో ఉండే ఎన్క్రిప్టెడ్ %QR% కోడ్ ద్వారానే అవసరమైన సమాచారం ధృవీకరణ చేయాల్సి ఉంటుంది. దీనిని కేవలం అధికారిక పద్ధతుల ద్వారా మాత్రమే స్కాన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు.%UIDAI% అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..హోటళ్ళు, కార్యాలయాలు, ఈవెంట్‌లలో ఆధార్ కార్డు ఫోటోకాపీలు తీసుకొని నిల్వ చేసేవారికి ఇది పెద్ద పరిరక్షణగా మారనుంది. ఈ కొత్త రూపకల్పనతో గోప్యత పెరగడమే కాకుండా డేటా దుర్వినియోగాన్ని పూర్తిగా అరికట్టడమే లక్ష్యమని పేర్కొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అధికారులు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**





తుగ్గలి మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల యందు,వసతి గృహాల యందు రాజ్యాంగ దినోత్సవ వేడుకలను బుధవారం రోజున అధికారులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రమైన తుగ్గలి లోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ రవి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ప్రజలకు చేసిన సేవలను గురించి ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి, వీఆర్వోలు,సచివాలయ ఉద్యోగులు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జొన్నగిరిలోని బాలుర వసతి గృహం నందు భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.జొన్నగిరి బాలుర వసతి గృహం నందు వసతి గృహ వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు ఆయన చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు.అంబేద్కర్ స్ఫూర్తితో విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఖోఖో పోటీలలో సత్తా చాటిన తుగ్గలి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు

**విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయులు ఆగస్టీన్, వ్యాయామ ఉపాధ్యాయులు చందు నాయక్.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మండల కేంద్రమైన మద్దికేర నందు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి ఉత్సవాల సందర్భంగా మూడు రోజుల కాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో తుగ్గలి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ టోర్నమెంట్ నందు అద్భుత ప్రదర్శనను కనబరిచి నాలుగవ స్థానాన్ని కైవసం చేసుకుని,5000 రూపాయల నగదు బహుమతిని కైవసం చేసుకున్నట్లు తుగ్గలి జడ్పీ హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు చందు నాయక్ తెలియజేశారు. ఈ పోటీలలో ప్రతిభ గారిని బరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆగస్టీన్, వ్యాయామ ఉపాధ్యాయులు చందు నాయక్,పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు అభినందించారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**రొంపిచర్ల, ఉదయం న్యూస్, నవంబర్ 26 :**

రొంపిచర్ల మండలంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, కార్యాలయాల్లో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వేడుకల్లో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు క్విజ్ పోటీలు నిర్వహించటం జరిగింది.మండలంలో నల్లగార్లపాడు గ్రామంలో దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జరిగాయి.ఆ గ్రామంలో గల అంబేద్కర్ నగర్ లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గోదా రమేష్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు, వెనుక బడిన వర్గాలకు చెందిన వారికి భారత రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది వెంకట్రావు, దేవదానం,జంగం బ్రహ్మనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# భాష్యంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం...

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో భాష్యం ఇంగ్లీషు మీడియం స్కూల్లో ఆ విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ సార్, జెడ్.ఈ.ఓ మాచాని కవిత గారి ఆదేశాల ప్రిన్సిపల్ నాగరాజ్ ఆధ్వర్యంలో బాష్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఇందులో జెడ్.ఇ.ఓ మాచాని కవిత మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 26న నిర్వహిస్తామని .1949లో ఈ రోజున భారత రాజ్యాంగం ఆమోదించబడింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ ప్రధాన శిల్పి. మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్దది. రాజ్యాంగం ప్రజలకు హక్కులు, బాధ్యతలు, స్వేచ్ఛను అందించింది. న్యాయం, సమానత్వం, స్వాతంత్రం వంటి విలువలను స్థాపించింది. ఈరోజు రాజ్యాంగాన్ని స్మరించుకొని గౌరవించే రోజు. దేశ సేవలో మనమూ నిజాయితీగా పాల్గొనాలని ఈరోజు మనకు గుర్తు చేస్తుందిని రాజ్యాంగం పట్ల పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు, క్విజ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. ఇందులో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు జెడ్.ఇ.ఓ మాచాని కవిత చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఇందులో హెచ్.ఎమ్ అనురాధ, మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నోడల్ అధికారులు విధులు నిర్వహించాలి

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఉదయం న్యూస్**



గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నోడల్ అధికారులు తమ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.నోడల్ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం ఎస్పీ మహేష్ బి గీతే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సమావేశమై, వారి విధుల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ నోడల్ అధికారుల విధులు, బాధ్యతలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు రాబోయే ఎన్నికలకు నోడల్ అధికారుల నియామకం చేపట్టినట్లు తెలిపారు. మానవ వనరుల నిర్వహణ, శిక్షణ, రవాణా, మోడల్ కోడ్ కండక్ట్, ఖర్చు పర్యవేక్షణ, పోస్టల్ బ్యాలెట్, ఎలక్టోరల్ రోల్స్, ఎన్నికల పరిశీలకులు విషయమై నోడల్ అధికారుల నియామకం చేసినట్లు తెలిపారు.వివిధ అంశాలకు సంబంధించి నియామకం చేసిన నోడల్ అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలకు సంబంధించి అన్ని విధాలుగా సర్వ సన్నద్ధం కావాలన్నారు. ఎన్నికల నిబంధనలు సమగ్రంగా చదివి అర్థం చేసుకోవాలని సూచించారు.ఎన్నికల నిర్వహణకు సరిపోను సిబ్బందిని సమకూర్చుకోవాలన్నారు పర్యవేక్షణ బృందాల రవాణాకు కావాల్సిన వాహనాలు సిద్ధ పర్చుకోవాలన్నారు వివిధ రకాలుగా జిల్లా యంత్రాంగానికి వచ్చే ఎన్నికల ఫిర్యాదులను వేగంగా,క్వాలిటీ పరిష్కారం చూపేలా సన్నద్ధం కావాలన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా అమలయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ శేషాద్రి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీపీఓ శర్పుద్దిన్ తదితరులు పాల్గొన్నారు

# చనిపోయిన కార్మిక కుటుంబ సభ్యులకు ఉద్యోగాలంటూ అబద్ధాల మాటలతో మభ్యపెడుతున్న మున్సిపల్ కమిషనర్

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో 10వ రోజు దీక్షల సందర్భంగా చనిపోయిన కుటుంబ సభ్యులకు అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించాలని కౌన్సిల్ సభ్యులకు వినతి పత్రాలు ఇచ్చే ప్రయత్నంలో పోలీసుల తోపులాటతక్షణమే నియోజకవర్గ శాసనసభ్యులు బి.వి.జయ నాగేశ్వర రెడ్డి కలగజేసుకుని బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి: ఏఐటీయూసీ,ఐఎఫ్టియుఎమ్మిగనూరు మున్సిపాలిటీలో పనిచేస్తూ మరణించిన 13 మంది పారిశుద్ధ్య కార్మిక కుటుంబ సభ్యులకు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించే విషయంలో మున్సిపల్ కమిషనర్ అబద్దాలతో బాధిత కుటుంబాలను మోసం చేస్తున్నారని లిసిపిఐ పట్టణ కార్యదర్శి జి. రంగన్న, సిపిఐ (ఎంఎల్ న్యూ డెమోక్రసీ) నాయకులు రాజు తెలిపారు. బుధవారం 10,వ రోజు నిరాహార దీక్షల సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు తక్షణమే ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించాలని, కౌన్సిల్ జరుగుతున్న సందర్భంగా కౌన్సిల్ గౌరవ కౌన్సిల్ సభ్యులకు వినతి పత్రాలు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తే పోలీస్ అధికారులు అడ్డుకోవడంతో తోపులాట జరిగిందని, ఈ కౌన్సిల్ సమావేశాన్ని కూడా అబద్దాలతో మున్సిపల్ కమిషనర్ పక్కదోవ పట్టించడం బాధాకరమని వారు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గా మూడేళ్ల పాటు గంగిరెడ్డి గారు ఉన్నారని, ప్రస్తుత టిడిపి ప్రభుత్వంలో రెండేళ్లు తానే మున్సిపల్ కమిషనర్ ఉన్నారని, మొత్తం ఐదేళ్లపాటు మున్సిపల్ కమిషనర్ గా ఉన్న సందర్భంలో బాధిత కుటుంబ సభ్యులకు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదని వారు మున్సిపల్ కమిషనర్ ప్రశ్నించారు.ఇప్పటికే బాధిత కుటుంబాలకు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆమోదించి సంతకం చేసి పంపిన ఇప్పటివరకు ఎవర్ని విధుల్లోకి తీసుకోలేదని వారు తెలిపారు. కాబట్టి తక్షణమే శాసనసభ్యులు బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి జోక్యం చేసుకుని తక్షణమే బాధిత కుటుంబ సభ్యులకు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించాలని వారి విజ్ఞప్తి చేశారు.ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి తిమ్మ గురుడు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడుతూ చనిపోయిన కుటుంబ సభ్యులకు మానవ దృక్పథంతో వారి కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించే విషయంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి గారు రాజకీయాలు చేస్తున్నారని పలుమార్లు ఆయన దృష్టికి తీసుకెళ్లిన అబద్ధాలతో 10 రోజులు,20 రోజులు నెల,రెండు నెలలు, అంటూ మాటలతో కాలయాపం చేస్తూ బాధిత కుటుంబ సభ్యులను రోడ్డుపాలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 10,వరోజు నిరాహార దీక్షలకు ఏపీయూడబ్ల్యూజే విలేకరులు సంఘం నాయకులు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ మాట్లాడిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు శ్రీనివాసులు నాయుడు,పరమేష్ గారికి దీక్షల సందర్భంగా,ఏఐటియుసి ఐఎఫ్టియు కార్మిక సంఘాల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక నాయకులు ఎల్లప్ప, శివకృష్ణ,రాజు, భీమన్న గౌడ్,ప్రతాప్,ఈరన్న, ఉరుకుందు,యోహాన, పాల్గొన్నారు.

# అభివృద్ధి కమిటీ

**పట్టణంలో ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ప్రతినిధులతో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో వైద్య సేవలు, సదుపాయాలు మరియు ప్రభుత్వానికి పంపాల్సిన ప్రతిపాదనలపై చర్చించారు.**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్**




ప్రతినిధి ఎమ్మిగనూరు పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ... ఎమ్మిగనూరు ఏరియా ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది అద్భుతంగా పనిచేస్తున్నారన్నారు. విపక్షాలు ఆస్పత్రిపై దుష్ప్రచారం చేస్తూ వైద్యుల మనోస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నాయని ఆక్షేపించారు. క్రిటికల్ కేర్ యూనిట్ మంజూరు చేయించేందుకు ఇప్పటికే కేంద్రానికి ప్రతిపాదనలు పంపామని గుర్తుచేశారు. పీపీపీ ద్వారా ఎమ్మిగనూరు ఏరియా ఆస్పత్రికి అధునాతన వసతులు సమకూరాయని తెలిపారు. పేదలకు ఉచితంగా మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని వివరించారు. ఎమ్మిగనూరు ఏరియా ఆస్పత్రికి పీపీపీ పద్ధతిలో సిటీ స్కాన్ వస్తే పేదలకు తక్కువ ధరకే సేవలందుతాయని ఎమ్మెల్యే తెలిపారు. పీపీపీ చార్జీలపై ప్రభుత్వ అజమాయిషీ వల్ల పేదలకు అధునాతన వైద్య పరికరాలతో కూడిన వైద్యం ఉచితంగా లభిస్తుందన్నారు. ఎమ్మిగనూరుకు చిన్నారులకు సంబంధించిన ఎస్ఎన్‌సీయూ మంజూరు కావడం హర్షణీయం అన్నారు. రూ.30 లక్షలతో ఆయూష్ భవనం కూడా కేంద్రం నుంచి మంజూరైందన్నారు. ఎమ్మిగనూరు ఏరియా ఆస్పత్రిని 200 పడకలకు అప్‌గ్రేడ్ చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు తెలిపారు. జనాభా పెరుగుతున్న దృష్ట్యా భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వానికి ప్రతిపాదించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో ఆస్పత్రి సూపరింటెండెంట్, వైద్యులు, నర్సులు మరియు వైద్య సిబ్బంది, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# నాగుల గుడిలో ఎమ్మెల్యే యరపతినేని పూజలు

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, నవంబర్ 26 :**



పిడుగురాళ్ల పట్టణం పిల్లుట్ల రోడ్డులోని నాగులగుడి దేవస్థానం నందు సుబ్రహ్మణ్య షష్టి మహోత్సవాల కార్యక్రమానికి గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల విశేష శాంతి కళ్యాణ మహోత్సవం పూజా కార్యక్రమాల్లో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే తో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## కెవిఎన్ ప్రొడక్షన్‌లో రావిపూడి

ఈతరం దర్శకుల్లో దర్శకుడు అనిల్ రావిపూడి వినోదం ప్రధానంగా ఆయన సినిమాలుంటాయి. ఈ ఏడాది సంక్రాంతికి వెంకటేశ్‌తో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో భారీ విజయాన్ని అందుకున్నారు. వచ్చే ఏడాది మెగాస్టార్ చిరంజీవితో 'మన శంకర వరప్రసాద్‌గారు' సినిమాతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు. అయితే తాజాగా ఆయన గురించి ఓ వార్త నెట్టింట చక్కర్లు కొడుతుంది. దక్షిణాదిలో భారీ సినిమాలు చేస్తున్న కెవిఎన్ ప్రొడక్షన్‌లో ఓ సినిమా చేయబోతున్నారని వార్తలొచ్చాయి. ఆ వార్తలు నిజమే అన్నట్లు ఆదివారం అనిల్ రావిపూడి పుట్టినరోజు సందర్భంగా క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ నిర్మాణ సంస్థ ఓ పోస్ట్ పెట్టడంతో ఈ కాంబోలో సినిమా ఖాయమని క్లియర్ అయింది. అయితే ఇందులో హీరో ఎవరు? అనే వివరాలు వెల్లడించలేదు. ఇదే బ్యానర్‌లో చిరంజీవి – బాబీ కొల్లి సినిమా, యష్, విజయ్ ప్రాజెక్టులు ఉన్నాయి. అలాగే పవన్‌కల్యాణ్, లోకేశ్ కనకరాజ్ కాంబోలో కూడా ఓ సినిమా ఉంటుందని టాక్ నడుస్తోంది.




## సంక్రాంతి రేసు నుంచి తప్పకున్న నవీన్ పోలిశెట్టి?

యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి, మీనాక్షీ చౌదరి జంటగా మారి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం అనగనగా ఒక రాజు. సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్య దేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, ప్రమోషనల్ కంటెంట్ అంతా మంచి ఆదరణను అందుకున్నాయి. ఎన్నో ఏళ్లగా ఈ సినిమా రిలీజ్ కోసం ఎదురుచూస్తూ ఉంది. ఎట్టకేలకు వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో రాజుగారు దిగుతున్నారు అంటూ మేకర్స్ ప్రకటించారు. దీంతో అందరూ ఈ సినిమా కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. ఈ మధ్యనే నవీన్ పోలిశెట్టి ప్రమోషన్స్ తో అదరగొట్టాడు. అయితే అది కూడా మూడునాళ్ళ ముచ్చటగా మారిపోయింది. అందుతున్న సమాచారం ప్రకారం ఈ సంక్రాంతి బరిలో కూడా రాజుగారు రావడం లేదని తెలుస్తోంది. చిరంజీవి మన శంకరవరప్రసాద్ గారు, ప్రభాస్ ది రాజా సాబ్, రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తి, విజయ్ జన నాయగన్, శర్వానంద్ నారీ నారీ నడుమ మురారి లైన్ లో ఉన్నాయి. ఇక ఇన్ని సినిమాలతో పోటీ తట్టుకోలేక రాజుగారు డ్రాప్ అయ్యారని, సంక్రాంతి రేసు నుంచి నవీన్ తప్పుకున్నాడని వార్తలు వస్తున్నాయి. అందుకే ప్రమోషన్స్ కూడా మధ్యలోనే ఆపేశారని సమాచారం. త్వరలోనే ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా తెలపనున్నారట.



### నటి శ్రద్ధాకపూర్‌కు గాయం

నటి శ్రద్ధాకపూర్ ప్రస్తుతం 'ఈతా'లో నటిస్తోన్న సందర్భంగా ఇటీవల ఈ సినిమా షూటింగ్‌లో ఆమె కాలుకు గాయమైంది. దీంతో అభిమానులు ఆందోళన చెందారు. తాజాగా తన హెల్త్ అప్‌డేట్‌ను శ్రద్ధా పంచుకున్నారు. విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలిపారు. ఒక అభిమాని గాయం ఎలా ఉందని పోస్ట్ పెట్టగా దానికి ఆమె రిప్లై ఇచ్చారు. 'పెద్ద దెబ్బ ఏం కాదు.. కాలి కండరానికి దెబ్బ తగిలి కొంచెం ఫ్రాక్చర్ అయింది. డాక్టర్లు విశ్రాంతి తీసుకోమన్నారు.
నేను క్షేమంగానే ఉన్నా.



## విడుదలకు ముందే పెద్ది రికార్డులు

### చికిరి చికిరి పాటకు వందమిలియన్ వ్యూస్

విడుదలకు ముందే రికార్డులను తన ఖాతాలో వేసుకుంటోంది 'పెద్ది'. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. దానికి కారణం ఇటీవల విడుదలైన 'చికిరి చికిరి' పాటనే. ఈ పాట రికార్డు స్థాయిలో వ్యూస్‌ను సొంతం చేసుకుంటోంది. 16 రోజుల్లో అన్ని భాషల్లో కలిపి 100 మిలియన్ల వ్యూస్‌ను (10 కోట్ల వ్యూస్) సొంతం చేసుకున్నట్లు టీమ్ తాజాగా తెలిపింది. దీంతో రామ్‌చరణ్ అభిమానులు సంబరపడుతున్నారు. మరోవైపు ఈ పాటలోని హుక్‌స్టెప్ కూడా బాగా వైరలవుతోంది. దీన్ని ఏకంగా సోషల్ మీడియాలో 5 లక్షల మందికి పైగా రీక్రియేట్ చేసినట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. ఇన్‌స్టా, యూట్యూబ్‌లో కలిపి ఇంతమంది దీన్ని రీల్స్ చేసినట్లు వెల్లడించింది. అలాగే హీరో నితిన్ కుమారుడు కూడా ఈ పాటకు చేతులు కదుపుతూ ఎంజాయ్ చేయడం అందరినీ ఆకట్టుకుంటోంది. చికిరి చికిరి... అంటూ సాగే ఈ సాంగ్‌ను ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ స్వరపరచగా, మోహిత్ చౌహాన్ ఆలపించారు. బాలాజీ సాహిత్యం అందించారు. ఇందులో జాన్వీకపూర్ అచ్చియ్యమ్మగా కనిపించనున్నారు.



## ప్రభాస్ ఇమేజ్‌కు తగ్గట్లుగా రాజాసాబ్


పాట విడుదల సందర్భంగా దర్శకుడు మారుతి
ఎన్టీఆర్ అభిమానులకు క్షమాపణలు

ప్రభాస్ అభిమానులు తనపై పెట్టుకున్న నమ్మకానికి మించి 'ది రాజాసాబ్' ఉంటుందని దర్శకుడు మారుతి అన్నారు. ప్రభాస్ హీరోగా ఆయన దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'ది రాజాసాబ్'. తాజాగా ఈ సినిమా నుంచి 'రెబల్ సాబ్' అనే పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ.. ఈ చిత్రం విడుదలైన రోజు థియేటర్లు కేరింతలతో మార్మోగిపోవడం ఖాయమన్నారు. అందుకు తనదే హామీ అని చెప్పారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా కనిపించనున్న ఈ చిత్రం జనవరి 9న విడుదల కానుంది. ప్రభాస్ కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్' సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ఒక్కో అప్‌డేట్ ఇస్తోంది. ఈ సినిమా నుంచి మొదటి పాట 'రెబల్ సాబ్'ను విడుదల చేసింది. తమన్ స్వరాలు సమకూర్చిన పాట ప్రస్తుతం ట్రెండ్ అవుతోంది.

ఇకపోతే మారుతి వివాదంలో చిక్కారు. మైక్ ముందు ఉంది కదా అని ఏదో ఒకటి అనేస్తున్నారు.. ట్రోల్స్ కు గురవుతున్నారు.. మళ్లీ తిరిగి క్షమాపణలు కోరుతున్నారు. తాజాగా డైరెక్టర్ మారుతీ.. ఎన్టీఆర్ ఫ్యాన్స్ కు క్షమాపణలు చెప్పాడు.రిలీజ్ డేట దగ్గరపడుతుండడంతో ప్రమోషన్స్ మొదలుపెట్టిన మారుతీ.. రాజా సాబ్ నుంచి రెబల్ సాబ్ అంటూ సాగే సాంగ్ ను రిలీజ్ చేశారు. ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్ లో మారుతీ.. ఎన్టీఆర్ ని అవమానించడంటూ ఫ్యాన్స్ రచ్చ చేయడం మొదలుపెట్టారు. ఈ ఈవెంట్ లో మారుతీ మాట్లాడుతూ.. 'కాలర్ ఎగరేసుకుంటారు.. అట్లా చెప్పను. ఎందుకంటే అవ్వన్నీ ఆ కట్ అవుట్ ముందు చాలా చిన్నవి అయిపోతాయి. నేను ప్రస్తుతం రెబెల్ యూనివర్సిటీలో చదువుకుంటున్నా. ప్రభాస్ ఫోటో జేబులో ఉంటే చాలు ఎలాంటి డైరెక్టర్ అయిన టాప్ డైరెక్టర్ అయిపోతాడు' అంటూ చెప్పుకొచ్చాడు. వార్ 2 ఈవెంట్ లో ఎన్టీఆర్ ఇలానే కాలర్ ఎగరవేసి తమ సినిమా హిట్ అవుతుందని చెప్పాడు. ఇప్పుడుమారుతీ ఎన్టీఆర్ నే అన్నాడని, తమ హీరోని పొగడడంలో తప్పు లేదు కానీ, వేరే హీరోతో కంపేర్ చేయడం .. ఆ హీరోని అవమానించడమే అని చెప్పుకొస్తున్నారు. ఇక ఈ విషయం పెద్దది కాకుండా మారుతీ ఆదిలోనే తుంచేశాడు. ఫ్యాన్స్ కి సారీ చెప్పి ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టాడు. ' ముందుగా నేను ప్రతి అభిమానికి హృదయపూర్వకంగా క్షమాపణలు కోరుతున్నాను. ఎవరినీ బాధపెట్టడం లేదా అగౌరవపరచడం నా ఉద్దేశ్యం కాదు. కొన్నిసార్లు మాటల ప్రవాహంలో మనం అనుకున్న మాటలు అనుకున్నట్లు రాకపోవచ్చు. నేను అన్న మాటలు వేరే విధంగా అర్థం చేసుకున్నందుకు నేను చింతిస్తున్నాను.ఎన్టీఆర్ గారి పట్ల మరియు ఆయన అభిమానులందరి పట్ల నాకు అపారమైన గౌరవం ఉంది. సినిమా పట్ల,మీ హీరో పట్ల మీరు చూపే ప్రేమకు నేను నిజంగా విలువ ఇస్తున్నాను. ఇది నేను ఉద్దేశ్యపూర్వకంగా చేయలేదని మనస్ఫూర్తిగా చెప్తున్నాను. ఈ విషయాన్ని అభిమానులు అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను' అంటూ చెప్పుకొచ్చాడు.

## ఫిబ్రవరి13న స్వయంభు విడుదల

### భారీ అంచనాలతో నిర్మాణం




ఒక సినిమా.. రెండు సంవత్సరాల కష్టం.. పదుల సంఖ్యలో సెట్స్.. వేల సవాళ్లు..' అంటూ 'స్వయంభు' విడుదల తేదీని ప్రకటించారు హీరో 'నిఖిల్'. ఆయన ప్రధానపాత్రలో భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. సంయుక్త, నభా నటేశ్ కథానాయికలు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 13న విడుదల కానున్నట్లు తెలుపుతూ వీడియో విడుదల చేశారు. హీరో నిఖిల్ సిద్దార్థ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న పీరియడ్ వార్ యాక్షన్ డ్రామా 'స్వయంభు' మరోసారి వార్తల్లోకి వచ్చింది. కొంతకాలంగా చిత్ర బృందం నుంచి ఎలాంటి అప్డేట్ రాకపోవడంతో ఫ్యాన్స్ నిరుత్సాహంలో ఉన్నారు. అయితే , ఈ రోజు మేకర్స్ చిత్రం విడుదల తేదీని ప్రకటించారు. 'కార్తికేయ 2'తో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన నిఖిల్ ఇప్పుడు మళ్లీ పాన్ వరల్డ్ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. మొదటిసారి దర్శకుడిగా మారుతున్న భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ యాక్షన్ డ్రామా వచ్చే ఫిబ్రవరి 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

సినిమా మొత్తం ఎనిమిది భాషల్లో విడుదల కానుంది.తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళం, చైనీస్, స్పానిష్, అరబిక్ భాషలలో మూవీని రిలీజ్ చేయనున్నారు. సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయిందని టీమ్ వెల్లడించింది. విడుదల తేదీ ప్రకటించిన సందర్భంగా, మేకర్స్ 'రైజ్ ఆఫ్ స్వయంభు' అనే స్పెషల్ వీడియోను రిలీజ్ చేశారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,